సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 172

మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ విదియ ఉ.8.30, విశాఖ రా.12.49 వర్జ్యం ఉ.6.15 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.39 వరకు

అమెరికాకు చైనా ఎగుమతులు

# నిలిపివేత



6లో

- అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతులపై వేటు
- అమెరికా కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడేఅవకాశం

అయోధ్య రామాలయానికి

# బెదరింపులు



6లో

- భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు
- ఆదివారం రాత్రి ట్రస్ట్ మెయిల్‌కు బెదరింపు మెయిల్

## బెంగాల్ హింసపై సుప్రీంకోర్టులో పిటిషన్

నివారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని వినతి



6లో




## కాంగ్రెస్ వల్లే అంబేద్కర్‌కు

# అవమానాలు

- అంబేద్కర్ కలలు నాశనం చేసిన కాంగ్రెస్
- స్వార్థం కోసం వక్ఫ్ రూల్స్ ఛేంజ్
- ఓటు బ్యాంక్ వైరస్‌ను వ్యాప్తి చేస్తోంది
- హిసార్ నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానం
- హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ ప్రారంభించిన ప్రధాని
- హర్యానా పర్యటనలో కాంగ్రెస్ పార్టీపై మోడీ తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ వాళ్లను కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోడీ ఆరోపించారు.




6లో

## బీజాపూర్‌లో 5 ఐఈడీలు స్వాధీనం

### భద్రతా బలగాలకు తప్పిన భారీ ముప్పు

ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో నక్సలైట్లు అమర్చిన 5 ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లను భద్రతా బలగాలు సోమవారంనాడు స్వాధీనం చేసుకున్నారు. దీంతో భద్రతా బలగాలకు భారీ ముప్పు తప్పింది. మాంకెలి గ్రామం సమీపంలో డర్ట్ ట్రాక్‌పై ఈ ఐఈడీలు కనిపించాయి.



6లో

## ఆరంభమైన

# భూ భారతి

**69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి అంకితం**

- జూన్ రెండవ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి పోర్టల్
- గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో ప్రజలకు మోసం
- ఎన్నికల హామీలో భాగంగా భూభారతి పోర్టల్ అమలు
- వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి తీసుకు వచ్చాం
- ప్రారంభించిన మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి



వివరాలు-2లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ఎస్సీ వర్గీకరణ

# జీవో విడుదల



3లో

- 8న బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపిన సర్కార్
- ఆమోదం తెలిపిన గవర్నర్, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో గెజిట్ విడుదల
- రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# విజయవంతంగా ప్రజావాణి

- పూలే ప్రజా భవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్నవైనం
- ఇప్పటి వరకు ప్రజలు సమర్పించిన అర్జీలు, వాటిలో పరిష్కారం ఎన్ని
- 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను నమోదు చేసుకున్న ప్రజలు
- పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం
- పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష

ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మజ్యోతిభా పూలే ప్రజా భవన్లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి.. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.



3లో

# నేడు సీఎల్పీ

- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం
- భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై చర్చ

వివరాలు-2లో

## ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన

# కాంగ్రెస్ ప్రభుత్వం



- దళిత బంధు ఇవ్వడంలో రేవంత్ విఫలం
- ఇప్పుడు ఎన్నికలు పెట్టినా..బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది : కేటీఆర్

వివరాలు-2లో

## అంతా ఇంతే!




ఆ వ్యతిరేకతను మన పార్టీకి అనుకూలంగా మలుచుకుందాం సార్

## సమాజాభివృద్ధిని

# పట్టించుకోరా?

- భావి భారత పౌరుల పై నిర్లక్ష్యం ఎందుకు..?
- తెలంగాణలో బీఈడీ, డీఈడీ చేసి, అన్నీ అర్హతలు గల 16 లక్షల మంది నిరుద్యోగులు
- ఉద్యోగం లేక తమ శక్తి -యుక్తులు వృదా అవుతున్న వైనం
- విద్యతోటే అభివృద్ధి సాధ్యం అని పాలకులు గ్రహించాలి
- నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి. బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



2లో

విద్య తోటే అభివృాఎద్ధి సాధ్యం అని అందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో 30వేల ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృా ఎష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డి కీ లేఖ రాశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈ క్రింది డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## సంపదను సృష్టిస్తాం...

# పంచుతాం

- రూ 12,500 కోట్లతో గిరిజనుల కోసం ఇందిరా గిరిజల వికాస పథకం
- ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- సంవత్సర కాలంలో 56 వేలకు పైగా ఉద్యోగాలను ఇచ్చాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా రాజీవ్ యువ వికాస్ పథకం
- ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం 22,500 కోట్లు కేటాయింపు
- కుల గణన చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



3లో

గత ప్రభుత్వం విధ్వంసం చేసిన సంస్థలను, వ్యవస్థలను బాగు చేసి సంపదను సృా ఎష్టించి తెలంగాణ ప్రజలకు పంపిణీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## నిప్పుతో ఆటలాడొద్దు



6లో

- యూనస్‌కు హసీనా హెచ్చరిక
- భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా

బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
15 ఏప్రిల్ 2025




# సన్నబియ్యంతో సహపంక్తి భోజనం

తెలంగాణ బ్యూరో్రపతినిధి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీల్లో ఒకటి. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఆమె చేసిన ఓ పనితో స్వయంగా ముఖ్యమంత్రి అభినందలను పొందింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళకు రేషన్కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మీని అభినందించారు సీఎం. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా తెలియజేశారు సీఎం రేవంత్.

# గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు భద్రత కల్పిస్తాం

● బిల్లు ముసాయిదాను ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలి ● ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి ● తుది ముసాయిదాను రూపొందించాలి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్రపతినిధిః గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. తయారు చేసిన ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్స్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదావు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

దేశంలోనే మొదటి సారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.



తెలంగాణ బ్యూరో్రపతినిధిః రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంస్థలో మూడున్నరేళ్లుగా వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. భవిష్యత్ లోనూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని

# అంబేద్కర్ ఆలోచన విధానమే టీజీఎస్ఆర్టీసీకి స్ఫూర్తి

## ఆర్టీసీ కళాభవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంత్యోత్సవాలు

ఆయన అన్నారు. టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యోత్సవాలు హైదరాబాద్ లోని కళా భవన్ లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. కులం, మతం, లింగ బేధం లేకుండా ప్రజలందరికీ సమాన అవకాశాలుండాలని అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. బలహీన వర్గాలకు చిరస్థాయిలో నిలిచిపోయే వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయాలు తరతరాలకు స్ఫూర్తి అని కీర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఇటీవల 3038 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణను ఈ నియామకాల్లో సంస్థ అమలు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి అన్ని అంశాలను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యాజమాన్యం పరిశీలిస్తోందని, కొందరు చేసే దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్ నర్మద, సీపీఎం ఉషాదేవి, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలతతో పాటు ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘ నాయకులు రాజయ్య నాయక్, గడ్డం శ్రీనివాస్, సుభాష్, యాదయ్య, కృష్ణ, చంద్రకళ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

**బస్ భవన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా హైదరాబాద్లోని బస్ భవన్ లో సోమవారం ఆ మహనీయుని చిత్రపటానికి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్ నర్మద, సీపీఎం ఉషాదేవి, సీటీఎంలు శ్రీదేవి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అవమానించింది

● కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 50వ శాతం బీసీలను 46% మాత్రమే చూపింది
● 10 శాతం ముస్లింలను కలిపి మోసం చేసింది ● బిజెపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిందని బిజెపి జాతీయ ఓబీసీ సెల్ కన్వీనర్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు.

అంబేద్కర్ పట్ల ఉన్న భక్తి, గౌరవంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ఆశయాలను, ఆలోచనలను ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అమలు చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను లోతుగా అధ్యయనం చేసి, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగంలో పెద్దపీట వేసి అనేక హక్కులు కల్పించారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీతో పాటు అప్పటి ప్రధాని నెహ్రూ అడుగడుగునా అనేకసార్లు అవమానపర్చారు. అంబేద్కర్ పట్ల మోదీ అత్యంత గౌరవంతో పాలనను కొనసాగిస్తున్నారు. ఆర్థిక రంగంలో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్ అని, న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ ప్రథమ కేంద్ర మంత్రివర్గంలో తన ప్రతిభను చాటినా, నెహ్రూ గారు ఆయనను రాజీనామా చేసేలా ఒత్తిడి తెచ్చారు. జమ్మూ కాశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370కు వ్యతిరేకంగా అంబేద్కర్ గళమెత్తారు. అది దేశ విభజనకు దారితీస్తుందని హెచ్చరించారు. జమ్ముకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా బాబాసాహెబ్ స్పష్టమైన వ్యతిరేకతను కాంగ్రెస్ పట్టించుకోలేదు. వీపీ సింగ్ మండల్ కమిషన్ను అమలు చేయగా, రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా రిజర్వేషన్లను అడ్డుకున్నారు. కులాల పేరుతో రిజర్వేషన్లు వద్దని వారించారు. తెలంగాణలో 51 శాతం బీసీలను 45 శాతంగా చూపించి, 10 శాతం ముస్లింలను బీసీల కోటాలో చేర్చి మోసం చేస్తున్నారు. ఇదేనా దేశానికి రోల్ మోడల్? నరేంద్ర మోదీ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి స్టాండప్ ఇండియా, ముద్రా లోన్లు తదితర పథకాలతో సహాయపడుతున్నారు. దళితుడిని రాష్ట్రపతిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిది. మైనారిటీ వర్గానికి చెందిన అబ్దుల్ కలామ్ గారిని రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బిజెపి కే దక్కిందన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తోంది. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కింది. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయాలి. మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ను గౌరవిస్తూ, వారి ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేస్తోంది. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అంబేద్కర్ జయంతి వేడుకలను పల్లెపల్లెనా, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశ చరిత్రలో పెద్ద స్కాం గ్రూప్-1

● గ్రూప్ మెయిన్స్ కు ఒక హాల్ టికెట్, ప్రిలిమ్స్ కు మరో హాల్ టికెట్ ● పరీక్ష రాసింది 21,093అయితే ..ఫలితాలు 21,103 మందికి ● బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో్రపతినిధిః తెలంగాణ గ్రూప్-1 లో భారత దేశ చరిత్రలోనే పెద్ద స్కాం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్ లో కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ 1 రికట్ మెంట్ విషయంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ మెయిన్స్ కు ఒక హాల్ టికెట్, ప్రిలిమ్స్ కు మరో హాల్ టికెట్ ఇచ్చారు.. పరీక్ష రాసింది 21,093అయితే ..ఫలితాలు 21,103 మందికి ఇచ్చారు.. పరీక్ష రాయకుండానే 10 మంది ఎలా వచ్చారు.. హాల్ టికెట్ నెంబర్ పక్క పక్కనే ఉన్న 654 మందికి ఒకే మార్కులు వచ్చాయి.. ఇది ఎలా సాధ్యం.. ప్రొఫెసర్ లతో ఎందుకు కరెక్షన్ చేయించలేదు. చాలా సెంటర్ లలో 10139 మంది రాస్తే 69 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు.. కానీ సెంటర్ నెంబర్ 18,19 అనే రెండు సెంటర్ లలో 1497 రాస్తే 74 మందికి జాబ్ లు వచ్చాయి.. ఈ రెండు సెంటర్ లలో కేవలం ఆడవాళ్ళను మాత్రమే ఎందుకు పరీక్ష రాయించారు.. సెంటర్ నెంబర్ 19 లో పరీక్ష రాసిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ కోడలుకు 206 ర్యాంక్ వచ్చింది.. లలో ఈమెకు ఫస్ట్ ర్యాంక్ వచ్చింది.. ఇది నాకు అనుమానంగా ఉంది.. పూజిత రెడ్డి అనే అమ్మాయి పరీక్ష రాసింది. ఆమెకు 483 మార్కులు వచ్చాయి అని డిక్లేర్ చేశారు.. ఆమె రీకౌంటింగ్ పెట్టుకుంటే 423 మార్కులు వచ్చాయి.. రీ కౌంటింగ్ పెట్టుకుంటే 60 మార్కులు తగ్గాయి అంటే.. కరెక్షన్ లో ఎన్ని తప్పులు ఉన్నాయో అర్థం అవుతుంది..

దీనిమీద జ్యూడిషియల్ ఎంక్వైరీ లేదా సీబీఐ ఎంక్వైరీ వేయాలి.. తప్పు ఉంది అని చెబితే కేస్ లు పెడుతున్నారు.. 563 మందిలో ఒక్కరినే ఇంటర్వ్యూకి పిలిచారు.. 1:2 పిలవకుండా ఒక్కరినే ఎందుకు పిలిచారు.

# సమాజాభివృద్ధిని పట్టించుకోరా?

● భావి భారత పౌరుల పై నిర్లక్ష్యం ఎందుకు..? ● తెలంగాణలో బీఈడీ, డీఈడీ చేసి, అన్నీ అర్హతలు గల 16 లక్షల మంది నిరుద్యోగులు ● ఉద్యోగం లేక తమ శక్తి -యుక్తులు వృదా అవుతున్న వైనం ● విద్యతోటే అభివృద్ధి సాధ్యం అని పాలకులు గ్రహించాలి ● ప్రభుత్వ పాఠశాలల్లోని 30 వేల ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ● నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలి ● సీఎం రేవంత్ రెడ్డికి. బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః విద్య తోటే అభివృద్ధి సాధ్యం అని అందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో 30వేల ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాశారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈ క్రింది డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం టీచర్ పోస్టులను భర్తీ చేశారు. వివిధ కారణాలతో మొత్తం టీచర్ పోస్టులు భర్తీ కాలేదు. ఇంకా పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నవి. ఇంకొక వైపు లక్షలాదిమంది నిరుద్యోగుల ఉద్యోగాలు లేక రోడ్ల వెంట తిరుగుతూ, శక్తి యుక్తులు వృథా చేసుకుంటున్నారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 12 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మత్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడి పోతున్నారు. దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో నీట్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారు. ఇటీవల జరిపిన టీచర్ పోస్టుల నియమకాలలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో నాన్ జాయినింగ్ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఉండడంతో భారీగా ఖాళీలు మిగిలిపోయాయి. ఇక ఎయిడెడ్ పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా నోటిఫికేషన్ జారీ కాలేదు. ఆదర్శ కస్తూర్బా పాఠశాలలకు పార్టీ టైమ్ టీచర్లతో నెట్టు కొస్తున్నారు. అలాగే రిటైర్ మెంట్ అయిన వాళ్ళ ఖాళీలతో కలిపి దాదావు 30 వేల టీచర్ పోస్టులు ఖాళీగా యున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ పాఠశాలలు 8000, ఎయిడెడ్ పాఠశాలలు 5900, ఎస్సీ/ఎస్టీ/బీసీ/ మైనారిటీ గురుకుల పాఠశాలలు- 7000, ఆదర్శ పాఠశాలలు - 4500, కస్తూర్బా పాఠశాలలు - 2000

ఇలా అన్నింటిలో కలిపి దాదావు 30 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. గెస్ట్ టీచర్స్/ పార్ట్ టైం టీచర్స్ ను నియమించి పాఠాలు చెబుతున్నారు. ఇంకొక వైపు బీఈడీ, డీఈడీ చేసి, అన్నీ అర్హతలు గల 16 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగం లేక తమ శక్తి -యుక్తులు వృథా అవుతున్నాయి. వీరి శక్తి యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించవలసిన అవసరం ఉంది.

టీచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నామనే బడ్జెటు ఖర్చు అవుతుందని కోణంలో చూడరాదు. ఈ టీచర్ల ద్వారా భావి భారత పౌరులైన భాలలను తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉపయోగపడే గొప్ప వారికి తయారు చేస్తామన్నామనే కోణంలో చూడాలి. పూర్తి స్థాయి టీచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే విద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారు. విద్యార్థులను తీర్చి దిద్దితే, వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, తెలివి తేటలకు సాన పెడితే గొప్ప ఇంజనీర్లు, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, సంఘ సంస్కర్తలుగా విలువ గల రాజకీయ నాయకులుగా తయరవుతారు, అప్పుడు దేశం శీఘ్ర గతిన అభివృద్ధి చెందుతుంది. వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కిందాలని, గత 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు ఎంత మంది ప్రమోషన్లు పొందారు, ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కిందాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కస్తూర్బా పాఠశాలలు ఎయిడెడ్ పాఠశాలల టీచర్ పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థికి నాలుగు పోస్టులలో సెలెక్ట్ అవుతారు. చివరకు ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృథా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని పలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుచిస్తున్నాము. అంతేగాక వీలుంటి రూల్స్ ని మార్చాలని అన్నింటికీ కలిపి ఒకే నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దీనివలన పోస్టులు మిగిలిపోవు కావుని వెంటనే టీచర్ పోస్టులను భర్తీకై నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పుడు ప్రక్రియ ప్రారంభిస్తే జూన్ విద్యా సంవత్సరంలో ప్రారంభం నాటికి పూర్తి స్థాయిలలో పాఠశాలల నిర్వహణ జరుగుతుందని కృష్ణయ్య లేఖలో పేర్కొన్నారు.

# నేడు సీఎల్పీ

● సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం
● భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ



తెలంగాణ బ్యూరో్రపతినిధిః నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్లోని నోవాటెల్లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్డ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్ల సమాచారమిచ్చారు.

# అంబేద్కర్ విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్



అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ మీడియాతో మాట్లాడారు. జనసంఘ్ కాలం నుంచే అనేక సందర్భాల్లో అంబేద్కర్ భావజాలానికి అనుగుణంగా పార్టీ నడుస్తూ వచ్చిందని, దేశ విభజనకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఘాటుగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బోధించిన అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం సమాజంలో చివరి వ్యక్తికి ప్రభుత్వ పథకాలు అందాలి అన్న భావనను వ్యక్తం చేశారు. అంబేద్కర్ కూడా అదేవిధమైన సిద్ధాంతాన్ని పాటించారు. పార్లమెంటులో ఆర్టికల్ 370 కు వ్యతిరేకంగా గళమెత్తిన మహానుభావుడు అంబేద్కర్ గారేనని అన్నారు. బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను భారతీయ జనతా పార్టీ నేడు ధైర్యంగా కొనసాగిస్తోంది. సమీకరించు – బోధించు – పోరాడు అనే అంబేద్కర్ తత్వాన్ని కొనసాగించే దిశగా మనమంతా కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్

● దళిత బంధు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం
● ఇప్పుడు ఎన్నికలు పెట్టినా..బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో్రపతినిధిః తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వాతావరణంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వరగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్కు కేటీఆర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలొస్తే.. బీఆర్ఎస్కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ చెబితే నమ్మరు కాబట్టే.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పిలిచి కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12లక్షలపై ఖర్గే, రాహుల్గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీరు సరైనది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 28శాతం వాటా ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. దళితబంధుతో బీఆర్ఎస్కు నష్టం జరిగిన మాట వాస్తవమని చెప్పారు. ఎన్నికల్లో గెలువు ఓటములు సహజమని.. కానీ దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు. ఖలేజా ఉన్న నాయకుడు కాబట్టే.. కేసీఆర్ దళితబంధు లాంటి పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. రూ.12లక్షలు కాదు కదా.. రూ.12లు కూడా ఇవ్వరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి దొంగ అని షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ దళితజాతికి మాత్రమే నాయకుడు కాదు. గాంధీ, నెహ్రూకు ధీటైన నాయకుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీ.. కేంద్రంలో ఎవరున్నా.. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్పై అమిత్ షా కామెంట్స్ దారుణమని చెప్పారు. మతం మతం అంటూ బీజేపీ దేశంలో విద్వేశాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. రైతుకు కరెంటు, రుణమాఫీ లాంటివి ఇస్తే.. మోదీ, బీజేపీకి నచ్చదని అన్నారు. దోపిడీ దారులకు వేల కోట్లు మాఫీ చేయటానికి బీజేపీ వెనుకాడదని ఆరోపించారు. డీ లిమిటేషన్తో దక్షిణాది గొంతు కోస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బడుగుల బతుకుల్లో వెలుగులు నింపిన మహానీయుడు



తెలంగాణ బ్యూరో్రపతిధిః బడుగు, బలహీన వర్గాలు చీకట్లో ఉన్న వారికి వెలుగు చూపిన మహానీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ అన్నారు. ప్రపంచంలోని గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఆయన చదువుకున్నారని.. తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారని తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు. నగరంలోని అంబర్పేట, కాచిగూడలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో దశరథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపాడని తెలిపారు. అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. చదవండి, బోధించండి, సమీకరించండి, పోరాడండి అనే మంత్రాన్ని చెప్పాడని అన్నారు. దాన్ని ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. చదువు లేకుంటే జీవితం లేదని అన్నారు. వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నైషిద్యం సత్యనారాయణ మూర్తి బస్తీ అధ్యక్షుడు రవి ఇతర నేతలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి, సత్తా ఎవరికీ లేదు. అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించింది. ఆయనకు భారతరత్నను కాంగ్రెస్ తిరస్కరిస్తే వీపీ సింగ్ ప్రభుత్వం ఇచ్చిందనీ బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కీసరలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి దేశమంతా జరుపుకుంటుందనీ,ఇంత గొప్పగా దేశంలో ఎవరి జయంతి జరగదు. ప్రపంచంలో ఇన్ని విగ్రహాలున్న నాయకుడు కూడా ఆయనే అని అన్నారు. అంబేద్కర్ ని కేవలం దళితులకు రిజర్వేషన్లు కల్పించిన నాయకుడని చిన్నగా చూపే ప్రయత్నం తప్పు. ఆయన ఈదేశానికి ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో చెప్పారు. రిజర్వ్ బ్యాంకు, బ్యాంకింగ్ వ్యవస్థలు ఇచ్చారు. 75 ఏళ్ల తరువాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక వ్యవస్థగా మనం కొనియాడబడుతున్నాం అంటే దానికి కారణం అంబేద్కర్ . మన పక్కన ఉన్న పాకిస్థాన్, నేపాల్, అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ లో ఏం జరుగుతుంది చూస్తున్నాం అని అన్నారు. 140 కోట్ల జనాభా.. వివిధ కులాలు, వైవిధ్యాలు, అంతరాలు, భాషలు, సంస్కృతులు ఉన్నా మనం చల్లగా ఉండడమే కాకుండా, ప్రపంచానికి ఆదర్శంగా ఉండడానికి పునాదులు వేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజ్యాంగాన్ని ఏ పార్టీలు అధికారంలో ఉన్న తూచ తప్పకుండా పాటించాలి. అంబేద్కర్ కేవలం హక్కుల గురించి మాత్రమే కాదు, ఆయన బ్రతుకులను స్పృశించారు. దేశ సంపద అందరి ఆకలి తీర్చాలని చెప్పారు. అయినా 77 ఏళ్లు అయిన పేదరికం పూర్తిగా పోలేదు గొప్ప సామ్యవాదం రాలేదు, కులం, మతాలు పోలేదు. జయంతి అంటే దండలు వేయడం కాదు.. ఆయన ఆలోచనలు అర్థం చేసుకోవాలి

# విజయవంతంగా ప్రజావాణి

● పూలే ప్రజా భవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్నవైనం ● ఇప్పటి వరకు ప్రజలు సమర్పించిన అర్జీలు, వాటిలో పరిష్కారం ఎన్ని ● పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష ● 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను నమోదు చేసుకున్న ప్రజలు ● వీటిలో 68.4 శాతం (37384) అర్జీలు పరిష్కారమని ముఖ్యమంత్రికి అధికారుల వివరణ ● పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మజ్యోతిభా పూలే ప్రజా భవన్లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి.. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్ లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. దీంతో మండలస్థాయిలో, డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలు వెంటవెంటనే అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని, ముఖ్యమంత్రికి లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని అన్నారు. అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయటం వేగవంతమవుతుందని అన్నారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి.. వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు సీఎం రేవంత్ ఘన నివాళి

### ట్యాంకుబండ్ వద్ద మహనీయుడి విగ్రహానికి పూలమాలలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సోమవారం రాజ్యాంగ నిర్మాత జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ ముందు చూపు వల్లే తెలంగాణ

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ భవన్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వ్యక్తిత్వం, నాయకత్వం, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను కొనియాడారు. అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ తీసుకున్న కీలక నిర్ణయాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఆలోచన నాయకత్వం వల్లే మనకు ఈరోజు తెలంగాణ లభించింది. అంబేద్కర్ కారణంగానే మనకు అత్యుత్తమ రాజ్యాంగం లభించిందని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో ముందుచూపుతో కూడినవని, అందుకే ఈ దేశంలో ప్రజాస్వామ్యం పటిష్టంగా నిలిచిందని పేర్కొన్నారు.




# సంపదను సృష్టిస్తాం... ప్రజలకు.. పంచుతాం

● రూ 12,500 కోట్లతో గిరిజనుల కోసం ఇందిరా గిరిజల వికాస పథకం ● ఐదు సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం ● సంవత్సర కాలంలో 56 వేలకు పైగా ఉద్యోగాలను ఇచ్చాం ● దేశంలో ఎక్కడా లేని విధంగా రాజీవ్ యువ వికాస్ పథకం ● నిరుపేదల కడుపు నింపడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ ● ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం 22,500 కోట్లు కేటాయింపు ● కుల గణన చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం ● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, 14 ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్ : - గత ప్రభుత్వం విధ్వంసం చేసిన సంస్థలను, వ్యవస్థలను బాగు చేసి సంపదను సృష్టించి తెలంగాణ ప్రజలకు పంపిణీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనుల పరిశీలన అనంతరం సోమవారం మంచిర్యాలకు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా నుండి మొదలుకొని ఖమ్మం జిల్లా వరకు ఉన్న గిరిజనుల అభివృద్ధి కోసం ఇందిరా గిరి జల్ జల్ వికాస్ పథకం కోసం 12,500 కోట్లను కేటాయించి వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిలో భాగంగా గిరిజనులు వ్యవసాయం చేసుకోవడానికి సోలార్ పంపుసెట్ల ఏర్పాటు ,స్ప్రింక్లర్ల పంపిణీ ,డ్రిప్ ఇరిగేషన్ ,హార్టికల్చర్ ద్వారా వారికి కావాల్సిన తోటల పెంపకానికి ప్రోత్సాహాన్ని అందించి, అభివృద్ధి వైపు పయనించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా గిరిజన వికాస పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వము డ్వాక్రా గ్రూపు మహిళలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ఈ సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాల కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం మహిళా సంఘాలకు క్యాంటీన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ,ఆర్టీసీలో బస్సులను కేటాయించింది ,1000 మెగావాట్ల సోలార్ పవర్ ఏర్పాట్లు సైతం భాగస్తులను చేయడానికి ప్రణాళికలను రూపొందించిన ప్రభుత్వము కాంగ్రెస్సేనని అన్నారు.

అంతేకాకుండా మైక్రో ఇండస్ట్రీస్ ద్వారా మహిళలకు ప్రతి నియోజకవర్గంలో అవగాహన కల్పించి స్వయం ఉపాధి పథకాల కోసం ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణం చేయడానికి ఆర్టీసీకి 5500 కోట్లను చెల్లించిందని అన్నారు.

గత ప్రభుత్వంలో నిరుద్యోగులను మోసం చేసిన విధానానికి స్వస్తి పలికి సంవత్సర కాలంలో 56 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించిన ప్రభుత్వము కాంగ్రెసేనని అన్నారు మరికొన్ని ఉద్యోగాల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని వారికోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వీరికి జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేదల కడుపు నింపాలని ఉద్దేశముతో ప్రతి పేద కుటుంబంలోని వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వం సన్న బియ్యం ...సన్న బియ్యం ..అంటూ సన్నాయి నొక్కులు నొక్కిందే తప్ప పంపిణీ చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలోని మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేయడానికి 13,500 కోట్లను సివిల్ సప్లై శాఖకు చెల్లించడం జరుగుతుందని అన్నారు.

రైతులకు వ్యవసాయం కోసం వాడుకునే పంపుసెట్ల ఉచిత విద్యుత్ కోసం విద్యుత్ శాఖకు 12,500 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని అన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ కోసం 22 2500 కోట్లతో 45 లక్షల ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ప్రణాళికను రూపొందించడం జరిగిందని ,అది పురోభివృద్ధి లో ఈ సంవత్సరం నుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ,ఇండస్ట్రీస్ కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖ, మంచిర్యాల శాసనసభ్యులు పిఎస్ఆర్ ,ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి అంటే పూలమాలలు వేయడం కాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి అంటే పూలమాలలు వేయడం కాదు.. ఆయన ఆశయాలు కొనసాగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. ప్రపంచంలోని గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఆయన చదువుకున్నారని.. తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారని తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం కొల్లూరులో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో హరీశ్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్రావు మాట్లాడుతూ.. మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపాడని తెలిపారు. అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. చదవండి, బోధించండి, సమీకరించండి, పోరాడండి అనే మంత్రాన్ని చెప్పాడని అన్నారు. దాన్ని ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. చదువు లేకుంటే జీవితం లేదని అన్నారు. వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారని అన్నారు. అంబేద్కర్ జయంతి అంటే పూల మాలలు వేయడం కాదు, వారి ఆశయాలను కొనసాగించాలని హరీశ్రావు సూచించారు. అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపిందని తెలిపారు. మెజార్టీ అనే పదాన్ని తొలగించి ఆర్టికల్ 3 ని రూపొందించారని.. లేదంటే మేము 119 మంది, ఏపీ ఎమ్మెల్యేలు 175 ఉన్నందుకు తెలంగాణ ఎప్పటికీ రాకపోవునని చెప్పారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ముందు చూపుతో ఆలోచించి రాశారని.. అందువల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అంబేద్కర్ అందరి వాడు కానీ తెలంగాణకు మరింత దగ్గరి వాదని చెప్పారు. అందుకే సచివాలయానికి అంబేద్కర్ సచివాలయంగా కేసీఆర్ పేరు పెట్టారని గుర్తుచేశారు. దేశంలో ఏ సచివాలయం కూడా అంబేద్కర్ పేరు లేదని, మన తెలంగాణలో మాత్రమే ఉందని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల

● ఈనెల 8న బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపిన సర్కార్ ● ఆమోదం తెలిపిన గవర్నర్ .. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో గెజిట్ విడుదల ● రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజన ● గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం.. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జీవో విడుదలైంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవోను సీఎంకు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదన్నారు. అసెంబ్లీలో చర్చకే పరిమితం అయ్యాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే తాము కీలక అడుగు ముందుకేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామన్నారు. చెప్పినట్లే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు. రేవు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీవో నంబర్ 9ని విడుదల చేశామన్నారు. ఈ క్షణం నుంచే వర్గీకరణ అమలు అవుతుందన్నారు. రూల్స్ కోసం జీవో నంబర్ 10ని విడుదల చేశామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు. ఈరోజు నుంచి పెద్ద సంఖ్యలో ఖాళీలు భర్తీ చేయబోతున్నామని.. వాటన్నింటికి వర్గీకరణ వర్తిస్తుందని వెల్లడించారు. జీవో నంబర్ 29 ప్రకారం రోస్టర్ పాయింట్స్ కేటాయింపు ఉంటుందని.. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం చాలా సంతోషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యంగా పని చేస్తాం

### జి సి హెచ్ ఎస్ ఎల్ కార్యవర్గం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాదులోని ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్ లో ది జర్నలిస్ట్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ జనరల్ బాడీ సమావేశం సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మండభేరి గోపరాజు అధ్యక్షతన జరిగింది. గత నాలుగున్న రేళ్లుగా పర్సన్ ఇంచార్జ్ ఆధీనంలో ఉన్న సొసైటీకి ఇటీవల కాలంలో ఎన్నికల జరగడం, కొత్త కార్యవర్గం ఏర్పాటు కావడంతో ఐదు ఏళ్ల తర్వాత జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత ఐదు సంవత్సరాల ఆడిట్ రిపోర్ట్ ను సభ్యుల ముందు పెట్టి ఆమోదం తీసుకోవడం జరిగింది. అలాగే ప్రభుత్వం వెంటనే స్పందించి సొసైటీ కి ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విషయంలో చొరవ చూపాలని సభ్యులు కోరారు. అలాగే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని తీర్మానించారు. మరోవైపు సొసైటీ ఆస్తుల పరిరక్షణతో పాటు జర్నలిస్టుల కాలనీల సంక్షేమం, అభివృద్ధికి మరింత కట్టుబడి మెరుగ్గా పనిచేయాలని నిర్ణయించింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి మిక్కిలినేని రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు మాసాదే లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీ డా. చల్లా భాగ్యలక్ష్మి, ట్రెజరర్ భీమగాని మహేశ్వర్ గౌడ్, డైరెక్టర్లు డి కమలాకరాచార్య, ష్మోఖ్మ, డి. వెంకటాచారి, స్వేచ్ఛ తో పాటు సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

● 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి అంకితం ● జూన్ రెండవ తేదీ నుండి పోర్టల్ రాష్ట్రవ్యాప్తంగా అమలు ప్రారంభం ● గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో ప్రజలకు మోసం ● ఎన్నికల హామీలో భాగంగా భూభారతి పోర్టల్ అమలు ● వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి తీసుకు వచ్చాం ● రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో భూ భారతి పోర్టల్ ప్రారంభమైంది. హైదరాబాద్లోని శిల్ప కళా వేదికగా ఈ పోర్టల్ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ ప్రారంభమైంది. సోమవారం హైదరాబాద్లోని శిల్పకళా వేదికగా ఈ భూ భారతి పోర్టల్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి చట్టాన్ని అంకితం చేస్తున్నామన్నారు. తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్.. జంగిల్.. జమీన్ నినాదంతోనే కుమురం భీమ్ పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తొలుత ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో ఈ పోర్టల్ను అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పోర్టల్ అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ పోర్టల్ను అప్ డేట్ చేసేందుకు ప్రజల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్ను రూపొందించారని విమర్శించారు.గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని మండిపడ్డారు. ధరణి ఆరాచకాల ఫలితం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పాడేశామన్నారు. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని.. అలాగే వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి ఉత్తమమైన చట్టం రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్రావు వంటి నేతల సూచనలు సైతం తమ ప్రభుత్వం స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నిలువెత్తు మూర్తి... జగమంత స్ఫూర్తి.. బి.ఆర్. అంబేద్కర్

### బీసీ సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఈ రోజు జరిగిన మహాత్మా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో గుజ్జ సత్యం మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఇది వ్యక్తిత్వ నిర్మాణ యుగమని . ఈ యుగ సంకేతంగా ప్రపంచంలో వెలుగొందుతున్న మేధావుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రసిద్ధులని , విద్య మానవుడిని ప్రపంచీకరించాలని కుల వివక్ష కోరల్లోకి దింపకూడదని అంబేద్కర్ ఆశించారని. ఆ కోణంలో ఆయన ప్రపంచ మానవ సంస్కృతికి ప్రతీక. భారత రాజ్యాంగ శిల్పిగా, స్త్రీ విముక్తి ప్రదాతగా, మానవతా దార్శనికుడిగా, బౌద్ధ తత్వబోధకుడిగా, వ్యక్తిత్వ నిర్మాణ దక్షుడిగా,యుగకర్తగా సామాజిక విప్లవ మార్గాన్ని నిర్దేశించిన అంబేద్కర్ బోధనలను చిత్తశుద్ధితో పాటించడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని అన్నారు. కార్యక్రమంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత జెల్ల నరేందర్, వెంకట్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి' భూవివాదాలకు పరిష్కారమవుతుందా?

తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ విషయాల్లో వేగంగా దూసుకుపోతూ ఉంది. ముందు బిసిలకు రిజర్వేషన్ ప్రతిపాదన, తర్వాత ఎస్సి వర్గీకరణకు సుప్రీమ్ కోర్టు ఆదేశాలను అనుసరించి వెంటనే కమిషన్ ఏర్పాటుబీ తర్వాత గవర్నర్ ఆమోదంబీఇప్పుడు భూభారతి చట్టం అమలులోకి తీసుకురావడం. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉన్న 'ధరణి' చట్టంతో అనేక సమస్యలు తలెత్తాయని భావించిన ప్రస్తుత ప్రభుత్వం వాటి పరిష్కారం దిశగా 'భూభారతి'ని రూపొందించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 14 న "భూభారతి" అనే కొత్త భూమి నమోదు విధానాన్ని ప్రారంభించింది. ఇది తెలంగాణ రాష్ట్రంలోని భూముల సంబంధిత ల్యాండ్ రికార్డులను ఆధునికీకరిం చడానికి, భూముల దరఖాస్తులను సులభతరం చేయడానికి, మరియు వాటి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకొచ్చిన ఒక కొత్త చట్టం. ఈ కార్యక్రమం భూమి పై గౌరవాన్ని ఇవ్వడం, భూమి సమస్యలు సరిగ్గా పరిష్కరించబడాలని, వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడానికి, అలాగే మునిసిపాలిటీ,గ్రామపంచాయతీలకు సంబంధించి మెరుగైన భూ రికార్డుల నిర్వహణకు సహాయపడుతుంది.

భూముల పట్ల ఉన్న వివాదాలు తగ్గించడం, భూమి స్వాధీనాలు, వ్యాపారాలు మరియు ఉపయోగాలు భూమి పట్టాల ద్వారా ఖచ్చితంగా గుర్తించబడేలా చేయడం,భూమి రికార్డులు ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్వహణ చేయడం,భూములపై ఉన్న ప్రతి ఆస్తి యొక్క పూర్తి సమాచారాన్ని సులభంగా పొందేలా చేయడం,ప్రజలు తమ భూములు, ఆస్తుల గురించి అన్ని సమాచారాన్ని ఒకే స్థలంలో పొందగలగడం,యూఐడీ ఆధారిత సమాచారం ద్వారా గుర్తింపు మరింత సరళీకృతం చేయడమే ఈ భూభారతి చట్ట లక్ష్యాలు.

అయితే గతంలో తెలంగాణ రాష్ట్రంలో 2020లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీని కింద భూమి పట్ల ఉన్న రికార్డులను ఒకే సైట్ లో ఎలక్ట్రానిక్ ఫార్మాట్ లో జమ చేయడానికి, భూమి గౌరవాన్ని ఇవ్వడానికి మరియు వ్యవసాయ భూములపై వివాదాలను తొలగించడానికి, సాంకేతికత ఆధారిత ఆధునికమైన పద్ధతులు తెలియపరచాలని రూపొందించబడినప్పటికి ఎన్నో సమస్యలు తలెత్తాయి.

కానీ దీనిలో భూమి ధృవీకరణ ప్రక్రియ చాలా కష్టతరంగా మారింది. వ్యవసాయ భూముల మార్పులు, యజమానుల పేరులో మార్పులు, వ్యాపారాలు, విభజన సమస్యలు సృష్టించాయి.చాలా మంది రైతులకు భూముల నిజమైన హక్కులు మరియు వారి పేరులో నమోదైన భూమి వివరాలను ధృవీకరించుకునే అవకాసం తగ్గిపోయింది.

భూమి ట్రాన్స్ఫర్ (కొనుగోలు, విక్రయం) ప్రక్రియలో చాలా అడ్డంకులు వచ్చాయి. పలు గ్రామాల్లో, పట్టాలు లేదా పోర్టల్ లో వివరాలు సరిపోలడం లేదు.రైతులకి తమ భూములను ఇతరులకు విక్రయించడం లేదా కొనుగోలు చేయడం కష్టమైన సమస్యగా మారింది.రైతుల వివరాలు ఆధార్ కార్డు తో అనుసంధానం చేయబడినప్పటికీ, కొన్ని గ్రామాలలో ఆధార్ తో భూమి వివరాలు సమకూరలేదు.కొంతమంది రైతులకి ఆధార్ నంబర్ లేకపోవడం వల్ల వారి భూమి రికార్డులను ధరణి సిస్టమ్లో నమోదు చేయడం సాధ్యం కాలేదు.

భూమి నిర్వహణలో తల్లిదండ్రులు -పిల్లల మధ్య భూమి గొడవలు, వివాదాలు పెరిగాయి. కచ్చితమైన వివరాలు లేకపోవడం వల్ల రికార్డులు తప్పుగా నమోదు అయ్యాయి.కొలతలు , భూముల విభజనలు, కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు సులభంగా పరిష్కరించబడలేదనే అభ్యంతరాలు రైతుల నుండి వచ్చాయి.

పెద్ద వ్యాపార సంస్థలు లేదా సంపన్న రైతులు, ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ పోర్టల్ ద్వారా తమ భూములు తొలగించి, మరింత భూమిని పొందినట్లు నమ్మకం వచ్చిందని కొంతమంది విమర్శించా రు.చిన్న మరియు మధ్య తరగతి రైతులకు, ప్రాథమిక సౌకర్యాలు లేకుండా, ఈ విధానం పూర్తిగా అమలు కావడం కష్టంగా మారింది.

ఈ సందర్భంలో మారిన ప్రభుత్వం కాంగ్రెస్ ధరణి స్థానంలో 'భూభారతి'ని అధికారంగా ఈ అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించింది. ఈ భూభారతి వెబ్ సైట్ ను తెలుగు,ఇంగ్లిష్ ,ఉర్దూ బాషలలో అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశాలు జారి చేసారు. జూన్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయబోతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముందు మూడు జిల్లాల పరిధిలోని మూడు మండలాల్లో ఏప్రిల్ పద్నాలుగు నుండి అమలవుతుంది ,పోర్టల్ మాత్రం అందరికి అందుబాటులో ఉంటుంది. ఈ మూడు మండలాల పరిధిలో ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించే దిశలో మార్పులు చేస్తాం,అలాగే ప్రజల దరఖాస్తులు పదిరోజుల్లో పరిష్కారం అయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. ఇంకా ఈ భూభారతి పోర్టల్ లో కృత్రిమ మేధను కూడా ఉపయోగించనున్నారు. వినియోగదారుల ప్రశ్నలకు వెంటనే సమాధానం ఇచ్చేలా చాట్ బొట్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ప్రశ్నకు సమా ధానం అందించడానికి 'భూమిత్ర' హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ధరణి పోర్టల్ లో ఉన్న సమాచారం భూభారతికి బదిలీ అవుతుందనిబీఅందులో ఎటువంటి ఆటంకాలు ఉండవు.

'భూభారతి' చట్టం అమల్లోకి రావడం ఎంత అవసరమో,ఈ పోర్టల్ గురించి రైతులకు,అలాగే వినియోగదారులందరికీఅవగాహన కల్పించడం కూడా అంతే అవసరం. ఇప్పటికే భూభారతి చట్టం ఈ దశకు రావడానికే ఎంతో జాప్యం జరిగింది. ఇక ఇప్పటినుంది అయినా ఈ 'భూభారతి'వేగాన్ని అందుకుంటే ప్రజలకు,రైతులకు మేలు జరుగుతుంది. ఇప్పుడు పైలట్ ప్రాజెక్ట్ ,తర్వాత పూర్తి స్థాయి కార్యాచరణ అభినందించదగిన విషయమే. కానీ భూమి వివాదాలంటేనే సంవత్సరాల తరబడి ఆలస్యం అవుతూ ఉంటాయి. ఇక ఇప్పటి ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ లు ,తర్వాత వాటిల్లో ఉన్న తప్పులు దిద్దుకుంటూ ఎక్కువ కాలం సాగదీస్తే మాత్రం పుణ్యకాలం కాస్త కరిగిపోతుంది. మిగిలిన విషయాల్లో ఎలా అయితే వేగంగా కాంగ్రెస్ దూసుకుపోతుందో అలాగే ఈ 'భూభారతి విషయంలో కూడా సాగిపోతేనే భూవివాదాలకు చెక్ పడుతుంది.

# బెర్లిన్ వాల్ లా ఉక్రెయిన్ వాల్ ?



- రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కీత్ కెలోగ్ వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా చర్చ
- ఈ వ్యాఖ్యలు దేశంలో భయాన్ని ,అభద్రతను రాజకీయంగా ఊహించని పరిణామాలు ఖాయం
- రోజురోజుకి యుద్ధ ప్రాతిపాదికన దేశాన్ని కాపాడుకునే దుస్థితి దాపురించే అవకాశం
- బెర్లిన్ గోడ నిర్మాణం వల్ల లక్షలాది కుటుంబాలు విడిపోయాయన్నది యదార్థం
- మళ్లీ ఈ తరహా విభజనలు జరిగేందుకు పెద్ద ఎత్తున్న ఆస్కారం

**తేజస్వి**
**హైదరాబాద్**

ఉక్రెయిన్-రష్యా యుద్ధం రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న సమయంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు సన్నిహితుడైన, మాజీ జాతీయ భద్రతా సలహాదారుడైన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కీత్ కెలోగ్ తాజాగా చేసిన కొన్ని వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి.ఆయన ఉక్రెయిన్ను బెర్లిన్ గోడ లా విభజించాలని సూచించారు.ఇప్పటికే ఉక్రెయిన్ దేశం రష్యా వల్ల దెబ్బ తింటూ ,రోజురోజుకి యుద్ధ ప్రాతిపాదికన దేశాన్ని కాపాడుకుంటూ ఉంటే, ఇలాంటి వ్యాఖ్యలు ఆ దేశంలో భయాన్ని ,అభద్రతనే కాదుబీ రాజకీయంగా ఊహించలేని పరిణామాలకు కూడా దారి తీయొచ్చు.

**బెర్లిన్ వాల్ అంటే ఏంటి ?**

బెర్లిన్ గోడ అనేది 1961 నుండి 1989 వరకు జర్మనీలోని బెర్లిన్ నగరాన్ని పశ్చిమ మరియు తూర్పు భాగాలుగా విభజించిన ఒక చారిత్రక నిర్మాణం. ఇది కోల్డ్ వార్ సమయంలో ఒక ప్రత్యేక రాజకీయ పరిణామంగా నిలిచింది. 1949 నుండి 1961 వరకూ, దాదాపు 2.5 మిలియన్ల మంది తూర్పు జర్మనీయులు పాశ్చాత్య బెర్లిన్కు పారిపోయారు. ఇది తూర్పు జర్మనీకి పెద్ద ప్రమాదంగా మారింది. యువత, నిపుణులు, విద్యావంతులు బయటికి వెళ్లిపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థపై దెబ్బ పడింది.ఈ పరిస్థితిని అడ్డుకునేందుకు తూర్పు జర్మనీ ప్రభుత్వం 1961 ఆగస్టు 13న రాత్రి బార్బెడ్ వైర్తో గోడను నిర్మించడం ప్రారంభించింది. ఆ తర్వాత అది కాంక్రీట్ గోడగా మారింది. ఇది 155 కిలోమీటర్ల పొడవుతో, 12 అడుగుల ఎత్తుతో ఉండేది. ఈ గోడ నిర్మాణం ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంలో అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెనెడీ 1963లో తన ప్రసంగంలో పశ్చిమ బెర్లిన్కు మద్దతు ప్రకటించారు.

**బెర్లిన్ వాల్ తో జరిగిన రక్తపాతం :**

బెర్లిన్ గోడ నిర్మాణం వల్ల లక్షలాది కుటుంబాలు విడిపోయాయి. కొందరికి తమ కుటుంబ సభ్యులను చివరిసారిగా చూడటమే ఆ గోడ ఏర్పడిన రాత్రి అయ్యింది. పలు సంవత్సరాల పాటు వారు కలుసుకోలేకపోయారు.ఈ గోడను దాటి పారిపోవాలనుకున్నవారు భారీ ప్రమాదానికి గురయ్యేవారు. గోడను దాటి పారిపోవడానికి ప్రయత్నించిన సుమారు 140 మందికిపైగా అక్కడే కాల్చి చంపబడ్డారు.

**జర్మనీ ఎలా ఒకటైంది ?**

1985లో మిఖాయిల్ గోర్బచెవ్ సోవియట్ యూనియన్ నాయకుడిగా బాధ్యతలు స్వీకరించి "గ్లాస్నోస్ట్" (పారదర్శకత), "పెరెస్ట్రోయికా" (పునర్నిర్మాణం) విధానాలు తీసుకొచ్చారు. ఈ మార్పులు తూర్పు యూరోప్ దేశాల్లో ప్రజాస్వామ్య భావజాలాన్ని పెంచాయి.

1989 నవంబర్ 9 న తూర్పు జర్మనీ ప్రభుత్వం పొరపాటుగా గోడ తెరుస్తున్నామని ప్రకటించింది. అది ప్రజల్లో ఉత్సాహం రేపింది. వేలాది మంది తూర్పు మరియు పశ్చిమ బెర్లిన్ వాసులు గోడవద్దకు చేరుకున్నారు. ఆ రాత్రి, ప్రజలు తమ చేతులతో గోడను ధ్వంసం చేయడం ప్రారంభించారు. చరిత్ర అక్కడే మారిపోయింది.

1990 అక్టోబర్ 3న తూర్పు మరియు పశ్చిమ జర్మనీ అధికారికంగా కలిశాయి. ఇది జర్మన్ ఏకీకరణ రోజుగా ప్రాచుర్యం పొందింది. దేశం ఒక్కటైన తర్వాత కొన్ని ఆర్థిక, సామాజిక సవాళ్లు ఎదురైనా, ఈ ఏకీకరణ యూరోపులో శాంతికి, అభివృద్ధికి దోహదపడింది.

**ఉక్రెయిన్ పరిస్థితి :**

2014లో రష్యా, ఉక్రెయిన్ యొక్క క్రిమియా ప్రాంతాన్ని ఆక్రమించినప్పటి నుండి అక్కడి పరిస్థితులే మారిపోయాయి. ఈ ఆక్రమణతో ఉక్రెయిన్ మరియు రష్యా మధ్య సంబంధాలు తీవ్రంగా పాడయ్యాయి. దీనితో, రష్యా అనేక అంతర్జాతీయ విమర్శలకు గురైంది,అలాగే ఉక్రెయిన్ దేశం తమ భూభాగం కోల్పోయింది.ఉక్రెయిన్ యొక్క తూర్పు ప్రాంతాలలో రష్యా మద్దతు పొందిన సెపరటిస్ట్ (విభజనవాద) బలగాలు 2014 నుండి పోరాటాలు కొనసాగిస్తున్నాయి. ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సైన్యం మరియు రష్యా మద్దతు పొందిన బలగాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. 2014లో డోనెట్స్ మరియు లుహాన్స్క్ ప్రాంతాల్లో జరిగిన ఘర్షణలు, ఇంకా పెరిగిపోతున్న ఉద్రిక్తతలు ఉక్రెయిన్కు తీవ్ర ఆర్థిక, సామాజిక నష్టం కలిగించాయి.

2022 ఫిబ్రవరి 24న, రష్యా పశ్చిమ ఉక్రెయిన్కు సైనిక దాడి ప్రారంభించింది. ఈ దాడి ఉక్రెయిన్లోని పెద్ద భాగాలను ఆక్రమించడానికి మరియు డోనబాస్ ప్రాంతంలోని సెపరటిస్టను సహాయం చేయడానికి ఉద్దేశించబడింది. ఇది ప్రస్తుత యుద్ధంలో బాగా పెరిగింది. రష్యా సైన్యం పెద్ద సంఖ్యలో ఉక్రెయిన్ లోకి ప్రవేశించింది, మరియు ఉక్రెయిన్ సైన్యం కూడా బలమైన ప్రతిఘటన ఇవ్వడం ప్రారంభించింది.ఉక్రెయిన్ లోని రాజకీయ వ్యవస్థ లో కూడా ఒత్తిళ్ళు పెరుగుతూ ఉన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్స్కీ, దేశం యొక్క భద్రత కోసం గట్టి నిర్ణయాలు తీసుకుంటున్నాడు. అయితే, తూర్పు ఉక్రెయిన్ లోని సెపరటిస్టు ఇంకా రష్యా మద్దతుతో పోరాటం కొనసాగిస్తున్నారు. ఇది దేశంలో మరింత రాజకీయ అసంతృప్తి కలిగిస్తుంది. ఉక్రెయిన్ దేశం ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ, భౌగోళిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రష్యా ఆక్రమణ, అంతర్గత విభేదాలు, మరియు అంతర్జాతీయ ఒత్తిళ్ళ కారణంగా దేశం విభజనకు గురవుతున్న సూచనలు కనిపిస్తూ ఉన్నాయి. ఈ విభజన ఆలోచనే ఉక్రెయిన్ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది, వారి ఐక్యతను, భద్రతను, మరియు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుంది.

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్స్కీ, 2019లో అధ్యక్షపదవికి ఎన్నికైనప్పుడు, రాజకీయ నేపథ్యంలేని వ్యక్తిగా ప్రజల మధ్య ప్రాముఖ్యత పొందారు. టెలివిజన్ కమెడియన్గా రాణించిన జెలెన్స్కీ, ఎన్నికల సందర్భంగా ప్రజలకు గవర్నెన్స్ను మార్చే నూతన దృక్పథం ఇచ్చాడు. అయితే, 2022లో రష్యా ఉక్రెయిన్పై ఆక్రమణ చేయడం ప్రారంభించగానే, జెలెన్స్కీకి ఎటువంటి అలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా, గొప్ప నాయకుడిగా నిలబడ్డాడు.

ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ వెనక్కి తగ్గే పరిస్థితి లేనట్టే అనిపిస్తుంది. ఇలాంటి పరోక్ష సూచనలు అగ్నికి ఆజ్యం పోసినా,దేనికి వెనుకాడకుండా ముందుకు పోతున్న ఉక్రెయిన్ పోరాట పటిమ ముందు రష్యా జిత్తులమారి వ్యూహాలు పని చేయవు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధ వ్యూహాలు కొనసాగుతున్న సమయంలో ఇలాంటి సూచనలు రావడం మాత్రం ప్రమాదకరమే!

# పాత స్నేహితుల పొత్తు - తమిళనాడులో కొత్త రాజకీయం?



- కొత్త ఊపిరి పోసుకు న్న బీజేపీ అన్నాడీఎంకే పొత్తు
- అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం ఉన్నదన్నది సుస్పష్టం
- దక్షిణాదిన వేళ్లూరుకోవాలన్నది కమలనాథులు పరితపన
- వెరసి పాత పొత్తులే సరికొత్తగా చిగురించిన వైనం
- "డిఎంకేకు వ్యతిరేకంగా" ఓటింగ్ను అనుకూలంగా మలచే ప్రయత్నం

**అప్పన్నగొనప**
**9440733620**

తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపిరి పోస్తున్న బీజేపీ %-% అన్నాడీఎంకే పొత్తు 2026 ఎన్నికలను కేంద్రంగా చేసుకొని భారత రాజకీయ రంగస్థలంపై తన ప్రభావాన్ని చూపించబోతుంది. గతంలో విడిపోయిన ఈ రెండు పార్టీలు మళ్లీ చేతులు కలిపిన విషయం ద్వారా, ఒక రాష్ట్ర రాజకీయ పునర్నిర్మాణానికి వేదిక సిద్ధమవుతోంది. ఈ పొత్తు వెనుక ఉన్న వ్యూహాలు, బీజేపీకి దక్షిణ భారతంలో పట్టు సాధించే ప్రణాళికలు, అన్నాడీఎంకేకు ప్రజాధారణ పునఃస్థాపన లక్ష్యాలు మొదలైన అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

2019 మరియు 2021 ఎన్నికల నాటికే బీజేపీ %-% అన్నాడీఎంకే పొత్తు తెగిపోయింది. జయలలిత మృతితో అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించింది. మోదీ-షా జంట బీజేపీని జాతీయ స్థాయిలో బలంగా తీర్చిదిద్దుతున్న వేళ, తమిళనాడు మాత్రం ఎప్పటికీ ఆ పార్టీకి అజేయంగా మిగిలింది. గతంలో రాజనీతిగతంగా జరిగిన విభేదాలు, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న తమిళ జాతీయతా భావాలు అన్నాడీఎంకేను తొలగించాయి. కానీ ఇప్పుడు, రాష్ట్రంలో డిఎంకే హయానికి వ్యతిరేకంగా ఏర్పడిన అసంతృప్తిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఈ పొత్తు తిరిగి రూపొందించబడింది.

2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, దేశంలో విపక్షాలు గందరగోళ స్థితిలో ఉన్నాయి. ఈ ఫలితాలు తమిళనాడు పార్టీలను కొత్త దారిలో నడిపించాయి. డిఎంకేకు వ్యతిరేకంగా ఒక కూటమి అవసరం ఏర్పడింది. దాంతో అన్నాడీఎంకే, బీజేపీ కలిసి తిరిగి సమరశంఖం మోగించాయి. ఇక్కడ ప్రధానంగా "మోడీకి వ్యతిరేకంగా ఓటింగ్" అనే భావన కన్నా "డిఎంకేకు వ్యతిరేకంగా" ఓటింగ్ను మలచే ప్రయత్నం బీజేపీ చేసింది. ఇది బీజేపీ దక్షిణ రాజకీయ వ్యూహాలలో ఒక కీలక దశగా నిలుస్తోంది.

తాజాగా నాయనార నాగేంద్రన్ను తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా ప్రకటించిన నిర్ణయం వ్యూహాత్మకంగా ఉంది. మద్దతుదారుల్ని ఆకర్షించే నాయకత్వానికి ఆయన అనుగుణంగా ఉండటమే కాదు, తమిళ సంస్కృతి, ఆత్మగౌరవ భావనకు దగ్గరగా ఉండే విధంగా పార్టీని మలచాలనే బీజేపీ లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అతి సంప్రదాయవాదాన్ని తక్కువ చేసి, ప్రాంతీయతను ఎక్కువగా ప్రదర్శిస్తూ పార్టీ ప్రజల మధ్యకి వెళుతోంది.

అన్నాడీఎంకే బలహీనంగా మారిన నేపథ్యాన్ని అన్వయించుకొని పార్టీ మళ్లీ బలపడాలంటే కేంద్రం మద్దతు అవసరమని అర్థం చేసుకుంది. రాష్ట్రంలో డిఎంకే పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని బీజేపీతో కలిసే వ్యూహం ద్వారా తమను తిరిగి "ప్రజల ఆప్షన్"గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అదే సమయంలో బీజేపీ కూడా అన్నాడీఎంకే మద్దతు లేకుండా రాష్ట్రంలో భవిష్యత్తు లేదు అనే విషయం గుర్తించి పొత్తుకు సిద్ధమైంది.

తమిళనాడు వోటింగ్ లో 70% పైగా ఓటు బ్యాంక్ ద్రవిడ్ పార్టీలు, ముఖ్యంగా డిఎంకే, అన్నాడీఎంకే మధ్యే ఉండేది. బీజేపీ ఓటు వాటా ఇప్పటికీ 5%-%10% మధ్యే ఉంది. కానీ మద్దతు నెమ్మదిగా పెరుగుతుంది. మతపరమైన అంశాలను అధికంగా ఉపయోగించకుండా, అభివృద్ధి, యువత ఆశయాలపై దృష్టి పెట్టడం ద్వారా బీజేపీ తన ఆధారం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇది రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు.

డిఎంకే నాయకత్వం పట్ల అసంతృప్తి ఉన్న ప్రాంతాల్లో బీజేపీ%-%అన్నాడీఎంకే కూటమి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి, ధరల పెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు పెరుగుతున్నాయి. మత ప్రాతిపదికపై కాకుండా సామాజిక విధానాల ప్రాతిపదికపై ఈ కూటమి ప్రజలకు ఓటింగ్ ఆప్షన్ ఇవ్వగలదా అన్నదే ప్రశ్న.

భారతదేశంలోని ప్రస్తుత రాజకీయం 'ఆలయ్ గేట్ – ప్రగతి గేట్'గా విభజించబడింది. ఇందులో 'ఆలయ్ గేట్' అంటే మతపరమైన నినాదాలు, ఆలయ రాజకీయాలు, హిందూత్వ సిద్ధాంతాలకు మద్దతుగా ఉన్న రాజకీయ సంస్కృతిని సూచిస్తుంది. ఇది ప్రధానంగా బీజేపీ ఉపయోగించే ప్రజాకర్షణ వ్యూహాలపై ఆధారపడిన భావన. మరోవైపు 'ప్రగతి గేట్' అనేది అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక సంక్షేమం వంటి అంశాల చుట్టూ తిరిగే విధానాన్ని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా బీజేపీ ప్రస్తుత ప్రచారంలో అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్నామని చెప్పే కోణం. ఈ రెండు తరహాల నారేటివ్లు దేశవ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకదానిలో మతపరమైన ఐక్యతకు ప్రాధాన్యం ఉంటే, మరొకదానిలో ఆర్థిక పురోగతికి ముఖ్యత ఇవ్వబడుతోంది. తమిళనాడులో బీజేపీ ఈ రెండింటినీ సమపాళ్లలో మిళితం చేయాలని ప్రయత్నిస్తోంది. మతఛాయలు మితంగా ఉంచి, అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్న వ్యూహమే ఈ పొత్తు లక్ష్యంగా పెట్టుకున్నది.

ఈ పొత్తును ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలంటే మీడియా, సోషల్ మీడియా వేదికల్లో బ్రాండ్ నిర్మాణం చాలా కీలకం. మోడీకి తమిళంలో సానుకూల ముద్ర ఏర్పడాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్కృతి, భాష, ప్రాంతీయ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలి. ఇది అన్నాడీఎంకేకు బలంగా ఉండే ఓటర్ల మధ్య బీజేపీకి మార్గం కల్పిస్తుంది

ఈ పొత్తు తుది ఫలితాలు తమిళ ఓటర్ల చేతుల్లోనే ఉన్నాయి. వాళ్ల ఆశలు, బాధలు, అభిప్రాయాలే రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఈ కూటమి ఒక కొత్త రాజకీయ సమీకరణంగా ఏర్పడి, తమిళనాడు రాజకీయాలే కాకుండా జాతీయ రాజకీయాలకూ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఈ పొత్తు నిలబడాలంటే నమ్మకాన్ని కాపాడుకోవాలి, ప్రజల దైనందిన సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఇది ఒక శాశ్వతమైన మార్గంగా నిలుస్తుంది.

# విద్యార్థుల బంగారు భవిష్యత్ దెబ్బతీస్తున్న పేపర్ లీక్లు

ఈ పేపర్ లీక్ వ్యవహారం అనేది ఈ రోజుది కాదు గతంలో సైతం పలు సందర్భాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్ తో ఈ పేపర్ లీక్ వ్యవహారం ఆటలాడుకున్న విషయం మనందరికీ విధితమే. ముఖ్యంగా పేపర్ లీక్ జరిగే అవకాశం ఏ మాత్రం జరుగనిరీతిలో సాంకేతికంగా మనం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికి ఈ సమాజంలో లాలూచి పడే వ్యక్తులు ఏదో ఒక మూలాన ఉండటం వలన ఇప్పటికి ఏదో ఒక సందర్భంలో పబ్లిక్ పరీక్షల సమయాన ఏదేని సబ్జెక్టు కు సంబంధించి ఈ పేపర్ లీక్ ఉదంతం సంభవిస్తూ బాగా కష్టపడి చదివే విద్యార్థులు నోట్లో మట్టి కొట్టేలా ఈ అనారోగ్యవాతావరణం పొడచూపుతుండటం నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం.ఇందుకు ప్రదాన కారణం ఈ సమాజంలో ఆర్థికంగా,రాజకీయంగా బాగా పలుకుబడి వున్న వ్యక్తుల అండదండలతో దానికి సంబందించిన శాఖలో పనిచేసే వ్యక్తులు డబ్బుకు ఆశపడి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే రీతిలో వ్యవహారిస్తూ మన భారతదేశ విద్యా వ్యవస్థకే,పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారి ఉనికినే భ్రష్టుపట్టించేలా వ్యవహరించే వారి తీరుతెన్నులు ఈ ప్రజాస్వామ్యనికి సంబంధించి ఓ సిగ్గుచేటైన,హేయమైన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతం ఈ మధ్యనే పేపర్ లీక్ వ్యవహారం ఒకటి బయటకు రావడం ఒక పెను సంచలనానికి కారణభూతమైంది. కనీసం తరచుగా సంభవిస్తున్న ఈ చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అయిన విద్యాశాఖకు చెందిన వారు గాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు వారిలో ఎవరైనా గాని లేక అయా శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి అనారోగ్య,అనాగరిక రీతిలో ఒకవేళ కాసులకు కక్కృతి పడి మరీ ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పాలుపంచుకుంటే మాత్రం అంతకు మించిన పాపం వారికి మరొకటి ఉండదు.ఎందుకంటే పబ్లిక్ పరీక్షల సమయాన ఈ పేపర్ లీక్ ఉదంతాలు బయటకు పొక్కితే మాత్రం అనవసరంగా బాగా చదువుకునే విద్యార్థుల,సరస్వతి పుత్రుల ప్రిపరేషన్ పై అది తీవ్ర ప్రభావం చూపి వారి చదువు ఆటకెక్కే ప్రమాదం సైతం బాగా పొంచి ఉంటుంది.ఎలాగంటే బాగా డబ్బు, పలుకుబడి ఉండి విద్య సరిగా అబ్బని విద్యార్థుల కోసం ఇలాంటి చట్టవిరుద్ధమైన పేపర్ లీక్ కు




ఎవరైనా ఉపక్రమిస్తే ఎంతైనా అది బాగా చదువులో ముందుండే వేలాది మంది విద్యార్థుల మెడకు ఖచ్చితంగా ఒక ఉరికంభం,ఒక ఉరికొయ్యను బిగించడం క్రిందకు వస్తుంది తప్ప మరొకటి కాదు.ం

ఏదిఏమైన మన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అయా విద్యాశాఖ మాత్యులు,అయా రంగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు,పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు పెద్దలు ఈ పేపర్ లీక్ వ్యవహారం విషయంలో మరోసారి ఎంతమాత్రం తప్పు దొర్లకుండా చట్టరీత్యా అత్యంత కఠినంగా వ్యవహారించాల్సిన గురుతర భాధ్యత వారందరిపై ఎంతైనా వుంది.ఏమైనా తరచుగా సంభవిస్తున్న ఈ పేపర్ లీక్ వ్యవహారం మన భారతదేశ విద్యా వ్యవస్థకే ఒక మాయని మచ్చ వంటిది, ఒక విధంగా ఈ అనారోగ్య వాతావరణం పొడచూపడం అనేది మన విద్యావ్యవస్థ యొక్క కీర్తి, ప్రతిష్టలకే ఖచ్చితంగా మసక బార్చే వ్యవహారం ఈ పేపర్ లీక్ ఉదంతం.ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అన్నింటికి మించి ముమ్మందు రాబోయే అకాడమిక్ సంవత్సరం లోనైనా ఈ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో విద్యావ్యవస్థకు ఇలాంటి అప్రతిష్ట తెచ్చే ఈ పేపర్ లీక్ వ్యవహారం తలెత్తకుండా విద్యార్థుల భవిత అదోగతిపాలు కాకుండా చట్టరీత్యా చాలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అయా రాష్ట్ర విద్యాశాఖ వారిపై, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు అధికారులపై ఎంతైనా వుంది.రేపటి మన భారతదేశ అభివృద్ధిలో పాలుపంచుకోబోయే మన సరస్వతి జ్ఞాన పుత్రుల, చదువులమ్మ తల్లి బిడ్డల జీవితాలు ముమ్మందు ఉజ్వలంగా మరో పది కాలాల పాటు దిగ్విజయంగా వర్ధిల్లాలి!

బొలో భారతమాతాకీ జై, మేరా భారత్ మహాన్!

**– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## అత్యధిక బుకింగ్స్ నమోదు చేసిన గోద్రెజ్ ప్రాపర్టీస్

2025 చివరి త్రైమాసికంలో తొలిసారిగా సేల్స్ బుకింగ్స్ రూ. 10,000 కోట్లు దాటడం మాకు ఎంతో సంతోషకరమైన విషయం. గత 3 సంవత్సరాలుగా మా సేల్స్ బుకింగ్స్ వార్షికంగా 55 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తున్నాయి.
దీనితో జీపీఎల్ తమ కార్యకలాపాల స్థాయిని సమూలంగా రీసెట్ చేసుకోగలిగింది. బుకింగ్ వేల్యూపరంగా వరుసగా రెండో ఏడాదీ భారత్ లో అతి పెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్ గా నిల్చింది. గోద్రెజ్ ప్రాపర్టీస్పై నమ్మకం ఉంచినందుకు గాను మా కస్టమర్లు, భాగస్వాములకు హృదయపూర్వక ధన్యవాదాలు.
2025 చివరి త్రైమాసికంలో రూ. 26,450 కోట్ల ఫ్యూచర్ బుకింగ్ వేల్యూతో రాబోయే రోజుల్లో మా ఆర్డర్ బుక్ పటిష్టంగా ఉంది. 2024లో క్యూఐపీ ద్వారా సమీకరించిన రూ. 6,000 కోట్ల ఈక్విటీ క్యాపిటల్‌కి, 2025 చివరి త్రైమాసికంలోలో ఆర్జించిన ఆపరేటింగ్ క్యాష్‌ఫ్లో కూడా తోడై మేము తదుపరి వృద్ధిపై పెట్టుబడులను కొనసాగించేందుకు తోడ్పడగలదు. భారత్లో కీలకమైన వివిధ రియల్ ఎస్టేట్ మార్కెట్లపై మేము అపారమైన అవగాహ నను పెంపొందించుకున్నాం. రాబోయే రోజుల్లో కీలకమైన వివిధ కొలమానాలవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనపరుస్తాం" అని గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎండీ & సీఈవో గౌరవ్ పాండే తెలిపారు.

## ఇండోర్‌లో వరల్డ్ కాన్‌క్లేవ్ 2025



ఇండోర్ : గ్లోబల్ ట్రయంఫ్ ఫౌండేషన్ మరియు ది బిజినెస్ అసెంట్ నిర్వహించిన ది వరల్డ్ కాన్‌క్లేవ్, ఇండోర్‌లోని షెరాటన్ గ్రాండ్ ప్యాలెస్‌లో ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 200 మందికి పైగా అగ్రశ్రేణి వ్యాపార నాయకులు, విద్యావేత్తలు మరియు మహిళా వ్యవస్థా పకులు పాల్గొన్నారు. ఇమేజ్ ప్లానెట్ వ్యవస్థాపకురాలు & ది బిజినెస్ అసెంట్ చీఫ్ ఎడిటర్ మోనికా జైన్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "ఒరిజినాలిటీ, ఎఫెక్టివ్ మరియు సృజనాత్మకత ఎక్సలెన్స్‌కు మూలస్తంభాలు అని మేము నమ్ముతున్నాము. భారతదేశం ఇంత బలమైన వ్యాపార దృక్పథం కలిగిన సమాజాన్ని పెంచుతున్నట్లు చూడటం చాలా సంతోషంగా ఉంది. వ్యవస్థాప కులు మరియు భవిష్యత్ నాయకులను సాధికారపరచడంలో మేము దోహద పడగల భారతదేశ వృద్ధి ప్రయాణంలో మేము భాగమైనందుకు గర్విస్తు న్నాము" అని గ్లోబల్ ట్రయంఫ్ ఫౌండేషన్ మరియు ది బిజినెస్ అసెంట్ వ్యవస్థాపకుడు అమిత్ జైన్ అన్నారు. "ఒరిజినాలిటీ, ఎఫెక్టివ్, కమ్యూనికేషన్ మరియు సృజనాత్మకత ఎక్సలెన్స్‌కు మూలస్తంభాలు అని మేము నమ్ముతున్నా ము. భారతదేశం ఇంత బలమైన వ్యాపార దృక్పథం కలిగిన సమాజాన్ని పెంపొందించడాన్ని చూడటం చాలా సంతోషంగా ఉంది. వ్యవస్థాపకులు మరియు భవిష్యత్ నాయకులను సాధికారపరచడంలో దోహదపడే భారతదేశ వృద్ధి ప్రయాణంలో మేము భాగమైనందుకు గర్విస్తున్నామన్నారు.

## "ఫాస్ట్ ఫ్యాషన్"కు ఐఏఏఆలివ్ క్రౌన్ గోల్డ్ అవార్డు




హైదరాబాద్ : అత్యంత గౌరవనీయమైన సృజనాత్మక ఏజెన్సీలలో ఒకటైన టెంపెస్ట్ అడ్వర్టైజింగ్, ప్రతిష్టాత్మక IAA ఆలివ్ క్రౌన్ అవార్డ్స్ 2025లో "ప్రెస్ అన్రిలీజ్డ్" విభాగంలో గోల్డ్ అవార్డు "ఫాస్ట్ ఫ్యాషన్" పేరుతో తన ఆలోచనలను రేకెత్తించే ప్రచారానికి అందుకుంది. IAA ఆలివ్ క్రౌన్ అవార్డ్స్ సస్టైనబిలిటీ కమ్యూనికేషన్లో శ్రేష్ఠతను జరుపుకుంటాయి మరియు టెంపెస్ట్ విజయం ఉద్దేశ్యంతో నడిచే సృజనాత్మకతలో ఏజెన్సీ యొక్క పెరుగుతున్న నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. అవార్డు గెలుచుకున్న "ఫాస్ట్ ఫ్యాషన్" ప్రచారం ఫాస్ట్ ఫ్యాషన్ యొక్క వినాశకరమైన పర్యావరణ వ్యయాన్ని క్యాప్చర్ చేసే దృశ్యమానంగా నిర్బంధించే చిత్రాలను రూపొందించడానికి ఆధునిక ఊఐసాధనాలను ఉపయోగిస్తుంది.ప్రపంచ మురుగునీటిలో 20%కి బాధ్యత వహించే నీటి కాలుష్యానికి వస్త్ర పరిశ్రమ అతిపెద్ద సహకారి ఎలా ఉందనే దానిపై దృష్టి సారిస్తూ, ప్రచారం వినియోగదారులు మరియు బ్రాండ్లు తమ ఎంపికలను పునఃపరిశీలించవలసిందిగా కోరింది. ఇది అధిక ఉత్పత్తి, అధిక వినియోగం మరియు స్థిరమైన ప్రత్యామ్నాయాల తక్షణ అవసరంపై సంభాషణను తెరపైకి తెస్తుంది.

## జెట్టై ప్రతిపాదిత పునర్నిర్మాణ స్కీమ్‌కి అనూహ్య మద్దతు

ఇటీవల ముగిసిన ఓటింగ్ ప్రక్రియలో రుణదాతల నుండి ప్రతిపాదిత అరేంజ్‌మెంట్ స్కీమ్‌కు గట్టి మద్దతును లభించిందని జెట్టై ప్రైవేట్ లిమిటెడ్ సంతోషంగా వెల్లడించింది. వాజిక్స్ ప్లాట్‌ఫామ్‌లో క్రిప్టో బ్యాలెన్స్‌లను కలిగి ఉన్న రుణదాతలందరు సింగపూర్ హైకోర్టులో దాఖలు చేయబడిన ప్రతిపాదిత పునర్నిర్మాణానికి ఓటు వేయడానికి అర్హులు. మార్చి 19 నుండి మార్చి 28 వరకు జరిగిన ఓటింగ్ ప్రక్రియ, క్రోల్ ఇష్యూయర్ సర్వీసెస్ ప్లాట్‌ఫామ్‌లో నిర్వహించబడింది. మొత్తం మీద, ఆమోదించబడిన క్లెయిమ్‌లలో 195,650,529.03 మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 141,476 స్కీమ్ రుణదాతలు ఓటు వేశారు. ఓటు వేసిన స్కీమ్ రుణదాతలతో, ఆమోదించబడిన క్లెయిమ్‌లలో 184,997,156.31 మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 131,659 స్కీమ్ రుణదాతలు ఈ స్కీమ్ కి 'అనుకూలంగా' ఓటు వేశారు. ఇది స్కీమ్‌కి మద్దతు ఇచ్చే స్కీమ్ రుణదాతల ఓటింగ్‌లో 93.1% మరియు విలువలో 94.6% ప్రాతినిధ్యం వహిస్తుంది.
అతి తక్కువ క్లెయిమ్‌లు ఉన్న రుణదాతల నుండి అతిపెద్ద క్లెయిమ్ లు ఉన్న రుణదాతల వరకు రుణదాతలందరికీ సంబంధించి, ఆమోదం రేటు 92% మరియు 95% మధ్య అసాధారణంగా స్థిరంగా ఉంది. ఆమోదం పొందిన క్లెయిమ్‌ల విలువ ఏదైనా సరే, జెట్టై(Zettai) కంపెనీకి చెందిన విభిన్న రుణదారుల నుంచి సమానమైన మద్దతు లభించడం వల్ల, ప్రతిపాదించిన పునర్నిర్మాణ విధానంపై విస్తృత సమ్మతి ఉందని ఇది నిర్ధారిస్తుంది.




"బలమైన విశ్వాస తీర్మానానికి మేము కృతజ్ఞులం" అని వాజిర్స్ వ్యవస్థాపకుడు నిశ్చల్ శెట్టి అన్నారు. "మా మొత్తం బేస్‌లో ఈ స్థిరమైన మద్దతు మా పునర్నిర్మాణ విధానం మరియు పునరుద్ధరణ ప్రణాళికపై ఉమ్మడి నమ్మకాన్ని చూపుతుంది. అన్నారు.

## ఆర్‌బిఐ నుంచి మరిన్ని రేటు కోతలను ఆశించవచ్చు



ఆర్‌బిఐ తన ద్రవ్య విధాన నిర్ణయం 25 బిపిఎస్ రేటు తగ్గింపు మరియు అనుకూల వైఖరిలో మార్పు కలయిక, రాబోయే నెలల్లో మరిన్ని రేటు కోతలను ఆశించవచ్చని ఆర్ బిఐ నుండి నిర్ణయాత్మక సంకేతం అని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త సాక్షి గుప్తా అన్నారు. 2025లో మరో రెండు రేటు కోతలు విధించబడతాయని మేము ఆశిస్తున్నాము, తదుపరి రేటు కోత జూన్ పాలసీలో అమలు చేయబడే అవకాశం ఉంది. ద్రవ్యత పరిస్థితులు మెరుగుపడుతూనే ఉండటంతో, ప్రస్తుత త్రైమాసికంలో తటస్థం కంటే సగటున ఉంటుందని అంచనా వేయబడింది, ద్రవ్య మార్కెట్ రేట్లకు మరియు డిపాజిట్ రేట్లకు రేటు కోతల ప్రసారం కూడా పెరిగే అవకాశం ఉంది.
సుంకాల ఉద్రిక్తతల కారణంగా పెరుగుతున్న ప్రపంచ ప్రతికూలతలను గుర్తించి, ఆర్‌బిఐ తన జిడిపివృద్ధి అంచనాను 20 బిపిఎస్ తగ్గించి 6.5%కి సవరించింది. ప్రపంచ ఉద్రిక్తతలు పెరుగుతూనే ఉంటే, ఈ అంచనాలకు మరింత ప్రతికూల ప్రమాదం ఉంది. విజయవంతమైన ద్వైపాక్షిక చర్చలతో ప్రస్తుత సుంకాల ప్రకటనలలో కొంత ఉపసంహరణ ఉందని భావించి2026కి జిడిపి వృద్ధిని 6.3% వద్ద ఆశిస్తున్నాము.

## మెడ్‌ట్రానిక్‌తో కలిసి కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్




హైదరాబాద్ : దక్షిణ భారతదేశంలోని ప్రముఖ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ నెట్‌వర్క్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, యువ మరియు వర్ధమాన సర్జన్లకు అధునాతన శస్త్రచికిత్సా విధానాలపై నైపుణ్యాలను పెంపొందించడానికి ఆరోగ్య సంరక్షణ సాంకేతికతలో ప్రపంచ నాయకుడైన మెడ్‌ట్రానిక్‌తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్రలోని కిమ్స్ ఆసుపత్రులలో 100 మందికి పైగా సర్జన్లకు శిక్షణ ఇవ్వడం, జనరల్ సర్జరీ, ఆంకాలజీ, యూరాలజీ-గైనకాలజీ మరియు ఎండోస్కోపీ వంటి ప్రత్యేకతలలో శస్త్రచికిత్స నైపుణ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సౌకర్యం థానే, ముంబై మరియు బెంగళూరులోని దాని రాబోయే సౌకర్యాలకు కూడా విస్తరించబడుతుంది. ఈ చొరవ కింద, వైద్యులు సర్జన్లు, విద్యావేత్తలు మరియు రిమోట్ నిపుణుల మధ్య రియల్-టైమ్, ఇంటరాక్టివ్ కమ్యూనికేషన్‌ను సులభతరం చేసే ప్రత్యేకంగా రూపొందించిన రిమోట్ టెక్నాలజీ పరిష్కారాన్ని పొందుతారు. ఈ అత్యాధునిక పరిష్కారం అధిక నాణ్యతగల శస్త్ర చికిత్స సహకారాన్ని నిర్ధారిస్తుంది, స్థానంతో సంబంధం లేకుండా సజావుగా నేర్చుకోవడం మరియు శిక్షణ అవకాశాలను అనుమతిస్తుంది. నిర్మాణాత్మకమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు బోధనా సెషన్‌లు, ఆచరణాత్మక అనుభవం మరియు పరిశీలనల మిశ్రమాన్ని కలిగి ఉంటాయి, ఇవి సర్జన్ల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభ్యాస అనుభవాన్ని నిర్ధారిస్తాయి. వివిధ శస్త్రచికిత్స జోక్యాలను కవర్ చేసే ప్రత్యేక విద్యా వర్క్‌షాప్‌లను నిర్వహించడానికి KIMS గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నుండి గౌరవనీయమైన అధ్యాపకులు గుర్తించబడ్డారు.
ఈ సహకారం గురించి మాట్లాడుతూ, మెడ్ ట్రానిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ప్రెసిడెంట్ మన్‌దీప్ సింగ్ కుమార్ ఇలా అన్నారు, "ఈ భాగస్వామ్యం భారతదేశంలో కీలకమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లను పరిష్కరించడంలో ఒక ముందడుగు, ఇక్కడ నైపుణ్యం కలిగిన వైద్యుల అవసరం చాలా ముఖ్యమైనది. కిమ్స్ హాస్పిటల్ నుండి క్లినికల్ నైపుణ్యం మరియు మెడ్ ట్రానిక్ నుండి వినూత్న శిక్షణ బోధనను ఉపయోగించుకుని, మేము శస్త్రచికిత్స నైపుణ్యంలో అంతరాలను తగ్గించడానికి ప్రయత్నిస్తాము మరియు రోగి ఫలితాలను అనుకూలీకరించిన కార్యక్రమాల ద్వారా మెరుగుపరుస్తాము. ఈ చొరవలు విధానపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడానికి మాత్రమే కాకుండా విలువ-ఆధారిత ఆరోగ్య సంరక్షణ సూత్రాలపై లోతైన అవగాహనను పెంపొందించడానికి కూడా రూపొందించబడ్డాయి, వైద్యులు అత్యున్నత ప్రమాణాల సంరక్షణకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తుంది." అన్నారు
కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు & ఛైర్మన్ డాక్టర్ భాస్కర్‌రావు బొల్లినేని మాట్లాడుతూ, "కిమ్స్‌లో, సాంకేతికత ఆధారిత అభ్యాసాన్ని క్లినికల్ ఎక్సలెన్స్‌తో అనుసంధానిం చడం ద్వారా తదుపరి తరం శస్త్రచికిత్స ప్రతిభను పెంపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. శస్త్రచికిత్స విద్య కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి మా కొనసాగుతున్న ప్రయత్నాలలో మెడ్‌ట్రానిక్‌తో మా సహకారం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రిమోట్ శిక్షణ పరిష్కారాలు మరియు ప్రత్యేక మాడ్యూల్‌లను ఉపయోగించుకోవడం ద్వారా, ఉన్నతమైన రోగి సంరక్షణను అందించడానికి అవసరమైన నైపుణ్యాలు, విశ్వాసం మరియు ప్రపంచ ఉత్తమ పద్ధతులతో యువ సర్జన్లకు సాధికారత కల్పించడం మా లక్ష్యం. ఈ చొరవ నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లాలనే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది. అని వివరించారు.

## 21న మార్కెట్‌లోకి ఒప్పో కె 13




21 ఏప్రిల్ 2025న ఒప్పో కె 13ని ప్రారంభించబోతోంది, ఇది 20,000 విభాగంలో స్మార్ట్ ఫోన్‌లను పునర్నిర్వచిస్తుంది. ఈ "ఓవర్ పవర్డ్" పరికరం ఈ సెగ్మెంట్ సాధారణంగా అందించే దానికంటే ఎక్కువ చేయడానికి మరియు మెరుగ్గా చేయడానికి ఇంజనీరింగ్ చేయబడింది. ఇది 790,000+ అన్ తూతూ స్కోర్‌తో సరికొత్త స్నాప్ డ్రాగన్ 6 జెన్ 4 ప్రాసెసర్‌తో అమర్చబడి ఉంది, భారీ 7000 మెగాహెడ్జెస్ బ్యాటరీ, 80 వాట్ సూపర్ ఓక్ ఫాస్ట్ ఛార్జింగ్, ధర పరిధిలో అసాధారణమైన పనితీరును అందించడానికి అన్ని కీలక వినియోగదారు ప్రాధాన్యతలను-పనితీరు, బ్యాటరీ జీవితం, గేమింగ్, ప్రదర్శన మరియు అతుకులు లేని కనెక్టివిటీని కవర్ చేసే పరికరం.
ఒప్పో కె 13లో గేమింగ్ మరింత మెరుగైన విజువల్స్, రెస్పాన్సివ్ ఇన్‌పుట్ మరియు తక్కువ జాప్యాన్ని అందించే స్నాప్ డ్రాగన్ ఎలైట్ గేమింగ్ ఫీచర్ ల ద్వారా మరింత మెరుగుపరచబడింది. ఒప్పో స్వంత ఏఐ ట్రినిటీ ఇంజిన్ బ్యాక్ గ్రౌండ్ లోడ్‌ను తగ్గించడానికి మరియు ఎఫ్పిఎస్ స్థిరత్వానికి ప్రాధాన్యత ఇవ్వడానికి నిజ సమయంలో ప్రాసెసింగ్ వనరులను డైనమిక్‌గా తిరిగి కేటాయిస్తుంది. ఈ ఇంటెలిజెంట్ ఆప్టిమైజేషన్ అధిక-డిమాండ్ దృష్టాంతాలలో స్పష్టమైన వ్యత్యాసాన్ని కలిగిస్తుంది, ప్రత్యేకించి బిజిఎంఐ మరియు ఫ్రీ ఫైర్ వంటి శీర్షికల కోసం, స్థిరత్వం మరియు ప్రతిస్పందన సమయం నేరుగా గేమ్ ప్లేను ప్రభావితం చేస్తుంది.

# కడప ఉక్కు కలేనా?

- అడుగు ముందుకు పడని సీమ వాసుల చిరకాల స్వప్నం
- సెయిల్ నివేదిక అంటూ చేతులెత్తేసిన కేంద్రం
- విశాఖ ఉక్కులో పెట్టుబడులు ఉపసంహరణకు సిద్ధమైన కేంద్రం కడప ఫ్యాక్టరీ నిర్మాణానికి ముందుకు వస్తుందా?
- వెల్లడికానీ మేకాన్ సంస్థ పూర్తి నివేదిక
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పైనే కడప ఉక్కు భవితవ్యం

కడప బ్యూరో - మేజర్ న్యూస్ : రాయలసీమ వాసుల చిరకాల స్వప్నమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి చెప్పినట్లే కనిపిస్తోంది. ఏపీ విభజన చట్టానికి కట్టుబడి ఉన్నామని చెబుతూనే అందులో కీలకమైన కడప ఉక్కు పై చేతులెత్తేసింది. ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కడప ఉక్కు పరిశ్రమపై దోబూచులాడుతోంది. ఈ విషయంలో కేంద్ర వ్యవహార తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి వంటి వారు పల్లెత్తుమాట అనడం లేదు. దీంతో సీమ ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతోంది. ఏపీ విభజన చట్టం అమలుకు కట్టుబడి ఉన్నామని కేంద్రం చెబుతోంది. ఇటీవలి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆమేరకు సానుకూల సంకేతాలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేలకోట్ల రుణ సదుపాయం కల్పించడం, పోలవరం నిర్మాణానికి పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారు. అయితే ఈ చట్టంలో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని దాటవేశారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమపై దాగుడుమూతలు ఆడుతూ వస్తున్నాయి. పర్యావరణ అనుమతుల పేరుతో జాప్యం చేస్తూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏకంగా ప్యాక్టరీ నిర్మాణానికి ఫీజిబులిటీ లేదని తేల్చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేవలం ఉక్కు ఫ్యాక్టరీ ని ఎన్నికల అస్త్రంగా మార్చుకుని పబ్బం గడుపుకుంటూ వస్తున్నాయి. కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బీజం పడింది. 10 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించేలా 2007 జూన్ 10న జమ్మలమడుగు వద్ద 10,670 ఎకరాల్లో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అయితే అనుకోని విధంగా వైఎస్ మరణించడం, అక్రమ మైనింగ్ వ్యవహారంలో గాలి జనార్దన్ రెడ్డి అరెస్ట్ కావడంతో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. 2018 డిసెంబర్ 27న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్మిస్తుందని చెబుతూ మైలవరం మండలం కంబాలదిన్నెలో ఫ్యాక్టరీకి శంఖుస్థాపనచేశారు. కానీ అడుగు ముందుకు పడలేదు. 2019 డిసెంబర్ 23న సీఎం హోదాలో వైయస్. జగన్ ఈ ఫ్యాక్టరీకి మరోసారి శంకుస్థాపన చేశారు. ఏపీ హైగ్రిడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో తెరపైకి తెచ్చిన జగన్ రూ.15 వేలకోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కానీ అది కుదరలేదు. ఆ తరువాత 2021 ఫిబ్రవరి 22న సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో లిబర్టీ కంపెనీకి ఆమోదముద్ర వేశారు. కానీ ఆ సంస్థ ఉలుకుపలుకు లేకుండా తప్పుకుంది. ఆ తరువాత ఎస్ఆర్ స్టీల్స్‌తో ఒప్పందం కుదిరింది. అది కూడా విఫలమైంది. తరువాత జెఎస్‌డబ్ల్యు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు వచ్చింది.ఫలితంగా మరోసారి జగన్ సీఎం హోదాలో ఫ్యాక్టరీ నిర్మాణానికి జెఎస్ డబ్ల్యు ఛైర్మెన్ జిందాల్ తో కలిసి 2023 ఫిబ్రవరి 15న జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె- పెద్ద దండ్లూరు గ్రామాల మధ్య మరోసారి శంఖుస్థాపన చేశారు. రూ.8800 కోట్లతో చేపట్టే ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో భాగంగా రూ.3300 కోట్లతో తొలివిడత పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా జెఎస్ డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ ప్రకటించారు. అయితే కేంద్ర పర్యావరణ అనుమతుల్లో జాప్యం జరిగిందనే వాదన ఉంది. 2023 డిసెంబర్‌లో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్ అప్పటి సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. పరిశ్రమ పనులు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు? తొలివిడత పనులను ఎప్పటి లోపు పూర్తి చేస్తారు?.. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలి? వంటివాటిపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. వచ్చే నెల జనవరి నుంచి పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా జిందాల్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు చెందిన జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించింది. 2024 ఏడాది జనవరి నుంచే ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తామని, నిర్దిష్ట గడువు లోపు మొదటి దశ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సజ్జన్ జిందాల్ ప్రకటించారు. కానీ.. నేటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో మరోసారి కడప ఉక్కు ఫ్యాక్టరీ పై సీమ ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీయేలో కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రంపై బాబు ఒత్తిడి చేస్తే కడపకు ఉక్కు పరిశ్రమ సాధించ వచ్చనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సీమ ప్రజలు సిద్ధమవుతున్నారు.

**సెయిల్ నివేదికలో ఏమంటోందంటే..:** విశాఖ ఉక్కు పరిశ్రమలో పెట్టుబడుల ఉపసంహరణపై కేంద్రం ముగిసలాడుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం సొంతంగా కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. అయితే దశాబ్దంన్నరగా ఈ ప్రతిపాదన నలుగుతోంది. ప్రాజెక్టు పూర్తి మీద ఆశలు పెంచుతూ ముగ్గురు ముఖ్యమంత్రులు దానికి శంకుస్థాపనలు చేశారు. కానీ పరిశ్రమ ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. ఈ నేపథ్యంలో కడప స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అనుకూలత లేదని సెయిల్ నివేదిక ఇచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి 'కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై పరిశీలన జరుపుతాం' అని పునర్విభజన చట్టం 2014 లోని 13వ షెడ్యూల్లో పేర్కొంది. ఇందుకు అనుగుణంగా 2014 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'సెయిల్' జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై పరిశీలన జరిపింది. అక్కడ ప్లాంట్ ఏర్పాటు లాభదాయకత కాదని వెల్లడించింది. 2017లో కేంద్రప్రభుత్వం మరోసారి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ రంగ సంస్థ 'మేకాన్'ను ఇందులో భాగస్వామిని చేస్తూ పరిశీలన బాధ్యతలను కూడా అప్పజెప్పింది. అయితే కడప జిల్లాల్లో నాణ్యమైన ముడి ఖనిజం లేదని సెయిల్ తన నివేదికలో పేర్కొంది. ముడి ఇనుములో ఉక్కు తక్కువగా ఉందని తెలిపింది. ఇనుప ఖనిజం శాతం 50, 54 మధ్యే ఉందని పేర్కొంది. మొత్తంగా అక్కడ పరిశ్రమ ఏర్పాటు లాభదాయకం కాదని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో తెలిపింది.
తర్వాత మేకాన్ సంస్థ జమ్మలమడుగులోని మైలవరం మండలం జంబాల దిన్నెలో స్థలాన్ని పరిశీలించింది. ఇక్కడ 5000 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. రవాణాకు జమ్మలమడుగు నుంచి రైల్వే ట్రాక్ను నిర్మించవచ్చు. గండికోట ప్రాజెక్టు నుంచి నీటిసరఫరా చేయొచ్చు. ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు) నుంచి విద్యుత్ సరఫరాకు వీలవుతుంది. అందువల్లే మేకాన్ ఈ ప్రాంతంలో ఖనిజ నిల్వలు, వాటి నాణ్యతపై మరోసారి పరిశీలన జరిపింది. అయితే, దీని నివేదిక పూర్తిస్థాయిలో ప్రభుత్వం బయట పెట్టలేదు. అదేవిధంగా జిల్లాకు సమీపంలోని బళ్లారి ఓబులాపురం మైనింగ్ గనుల గురించి ప్రస్తావించడం లేదు. వాస్తవ విషయాన్ని తొక్కిపెట్టి ఫీజిబులిటీ లేదని కేంద్రం కడప ఉక్కు పై దాటవేస్తుందనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.



**అదే వాస్తవమైతే అన్ని కంపెనీలు ఎందుకు వచ్చినట్టు.. :** కడప జిల్లాలో లభ్యమయ్యే మైనింగ్ లో ఇనుప ఖనిజం శాతం 50, 54 మధ్యే ఉందని సెయిల్ చెబుతోంది. ఇదే వాస్తవం అయితే మరి కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఇన్ని కంపెనీలు ఎందుకు ముందుకు వచ్చినట్లు అనే ప్రశ్న తలెత్తుతోంది. బ్రాహ్మిణి స్టీల్ పేరుతో గాలి జనార్దన్ రెడ్డి, రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో 2018 డిసెంబర్ 27న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 2019 డిసెంబర్‌లో ఏపీ హైగ్రిడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్, లిబర్టీ, ఎస్ ఆర్ స్టీల్స్, ప్రస్తుతం జేఎస్ డబ్ల్యూ కంపెనీలు ముందుకొచ్చాయి. ఈ సంస్థలన్నీ ఇనుప ఖనిజం లభ్యత గురించి తెలుసుకోకుండానే ముందుకొచ్చాయా?.. కేంద్రం వెనకడుగు వేయడానికి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అంతు చిక్కడం లేదు. పరిశ్రమ ఏర్పాటు అయితే వేలాది మందికి ఉపాధి లభిస్తుందనే గట్టి నమ్మకంతో రాయలసీమ ప్రజలు ఉన్నారు. కానీ ఆ దిశగా ఒక్క అడుగు పడటం లేదు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప కడప ఉక్కుకు మోక్షం లభించదు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సీమ వాసులు కోరుతున్నారు.
ఫైల్ ఫోటోస్...

# బడి దొంగ పంతుళ్లా... గ్యాంగ్ లీడర్!!

- అక్రమ సంపాదన కోసం అడ్డమైన పనులు
- ప్రైవేట్ కోచింగ్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- ప్రభుత్వ బడి పంతుళ్ల జీవితాలతో శామ్ చెలగాటం
- కోచింగ్ సెంటర్లకు అయ్యవార్లను ఆన్లైన్ ఆఫ్లైన్లోనూ తెగ వాడేస్తున్న వైనం
- అక్రమ కాసుల కోసం నిరుద్యోగుల వద్ద అవే అబద్ధాలు
- ఉద్యోగం గ్యారెంటీ పేరుతో బూటకపు హామీలు
- ఉద్యోగుల కర్మాగారం అంటూ పుస్తకాల్లో ముద్రణ నిరుద్యోగులను మోసం




ఏపీ క్రైమ్, ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ : హరే శ్యామ్ ఏ క్యా హై.. శ్రమ వారిది ఫలం నీకా.. వారి వారి జీవితాలను భవిష్యత్తును ఫణంగా పెట్టి ప్రభుత్వ అయ్యవార్లు ఆఫ్లైన్, ఆన్లైన్ అంటూ నీకోసం నీ కోచింగ్ సెంటర్ కోసం ప్రభుత్వ నిబంధనలను ధిక్కరించి పని చేస్తుంటే అక్రమ సంపాదన కోసం నిరుద్యోగుల వద్ద బూటకపు హామీలు వల్లె వేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుంది నిజం కాదా.. ఆ బడి దొంగ పంతుళ్లకు నీవే గ్యాంగ్ లీడర్ అంటుంది మేజర్ న్యూస్. శ్యామ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు శ్యామ్ గురించి మేజర్ న్యూస్ కు అందిన అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా నేటి దినపత్రిక సూర్య ఓ మూడు కథనాలను ప్రచురించింది. అవి ఇవే తేదీల వారీగా... ఫిబ్రవరి 4 2025న శ్యామ్ అదెలా సాధ్యం, మార్చి 2, 2025న హే.. నామ్ శ్యామ్ శ్యామ్ శ్యామ్ అంటూ మరోసారి, మార్చి 11, 2025న హరే శ్యామ్ ఏ క్యా హై, అంటూ పత్రికలో కథనాలు ప్రచురించాము. అయితే వాస్తవాలను దాచిపెట్టి శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత శ్యామ్ బడుగు బలహీన పత్రికైన నేటి దినపత్రిక సూర్య పై పలువురు న్యాయవాదులతో లీగల్‌గా నోటీసులు పంపించి బెదిరించే ప్రయత్నం చేయడం హాస్యస్పదం. మౌనమే అంగీకారంగా కథనాలు మేజర్ న్యూస్ నేటి దినపత్రిక ప్రచురించిన ప్రతి కథనం కూడా నీకు తెలిసే రాశాము. నీ నుండి ఎలాంటి సమాధానం రాని కారణంగానే నీ మౌనమే నీ ఇన్స్టిట్యూట్లోనీ తప్పిదాలు అవినీతికి అంగీకారంగా భావించాల్సి వచ్చింది. అందులో భాగమే ఈ కథనాలు. నీవు ఏ విధంగా వెళ్లిన న్యాయస్థానం కూడా మావైపే మొగ్గు చూపుతుంది అన్న దానికి మా వద్ద ఆధారాలు ఉన్నాయి. ప్రభుత్వ బడిపంతుళ్ల జీవితాలతో శ్యామ్ చెలగాటం ప్రభుత్వ బడిపంతుల్లా జీవితాలు భవిష్యత్తు శ్యామ్ కోసమే కాదు కాదు ఆయన పేరు ప్రతిష్టలు, ఆయన ఇన్స్టిట్యూట్ కోసమే దారపోస్తు న్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అది కూడా ఏ తరహాలో ఉంది అంటే దేశంలోని క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లాగా రాష్ట్రంలో బడికి పోకుండా ప్రభుత్వ బడులు ఎగ్గొట్టే బడిపంతులతో ఆన్లైన్, ఆఫ్లైన్ కోచింగ్ సెంటర్ల పేరుతో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నాము. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కి గొడుగు పడుతూ ఆ నేతలు ఆ ఉన్నత అధికారుల సహకారం మద్దతుతో ప్రభుత్వ ఉపాధ్యాయుని కోచింగ్ వ్యాపారానికి వాడేస్తున్నారు. ఇది విద్య హక్కు చట్టం 2009, ఎన్‌సిటి ఈ నైతిక నియమావళి సర్వీస్ రూల్స్ కు విరుద్ధమని తెలుస్తోంది. ప్రభుత్వ టీచర్లు ప్రభుత్వ కోచింగ్ సెంటర్ల కార్యకలాపాల్లో పాల్గొనకూడదని స్పష్టంగా ఉన్న తెగ వాడేసుకుంటూ చేస్తుందే తప్పు పని దీనికి తోడు తగదునమ్మా అన్నట్లుగా బాహుబలి టైప్‌లో ప్రభుత్వ టీచర్ల ఫోటోలు పెట్టి మరీ మా శ్యామ్ కోచింగ్ సెంటర్‌కి రండి అంటూ నిరుద్యోగులను నీవు ఆహ్వానించిన తీరు చూస్తే సమాజమే నవ్విపోతుంది. శ్యామ్ కోచింగ్ సెంటర్‌కి వెళ్లి పాఠలు చెబుతున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరే .. కూటమి ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రస్థాయిలోని ఉన్నత అధికారులు, హైకోర్టు న్యాయమూర్తులు ఒక్కసారి తమ మొర ఆలకించి శ్యామ్ ఇన్స్టిట్యూట్ యాప్, యూట్యూబ్ చానల్‌ను పరిశీలిస్తే... తెలుగు కంటెంట్ గ్రామర్ ఫ్యాకల్టీ సత్యా రమేష్, తెలుగు మెథడ్ అరుణ్ కుమార్, ,జీకే రవి శ్రీకాకుళం, జీకే శ్రీనివాసులు ఒంగోలు, ట్రై మెథడ్ శ్రీనివాస్ నెల్లూరు, మ్యాథ్స్ రాంబాబు, సోషల్ మెథడ్ అంజినేయిలు, ఫిజిక్స్ హేమంత్ కుమార్ గాలివీడు, వీరే కాకుండా ఇంకా ఆఫ్లైన్ డీఎస్సీ, కానిస్టేబుల్ కోచింగ్ లో చాలామంది ప్రభుత్వ టీచర్లు పని చేస్తున్నారనీ శ్యామ్ నీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు ఇదంతా అక్షరసత్యం కాదంటావా మరిన్ని వివరాలను ఈ కోచింగ్ సెంటర్ నిర్వహణకు ముందు నీ ఆస్తులు, ఇప్పుడు నీ అక్రమ ఆస్తులు బందోబస్తు మొత్తాన్ని సమాజానికి పరిచయం చేస్తామని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.



# మెహుల్ ఛోక్సీని భారత్‌కు తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు..!

ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీని భారత్‌కు రప్పించేందుకు ఉన్న ఏ అవకాశాన్ని వదల కూడదని ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు సమాచారం. ఈ క్రమంలో చట్టపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వాడుకోవాలని భావిస్తోంది. ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్లవార్తా ఛానెల్ ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఛోక్సీకి చెందిన న్యాయవాద బృందం అతడిని భారత్‌కు తరలించకుండా తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలో భారత్‌కు న్యాయపరమైన సవాళ్లు ఎదురు కానున్నాయి.దీనికి తోడు అతడికి బ్లడ్‌క్యాన్సర్ ఉండటంతో బెయిల్‌కు కూడా తీవ్రంగా ప్రయత్నిం చవచ్చు. "మా క్లయింట్ పారిపోయే ప్రమాదం లేదు. అతడి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. అతడు క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్నాడు" అని అతడి లాయర్ విజయ్ అగర్వాల్ పేర్కొన్నారు.

**అప్పగింత ప్రక్రియ మొదలైనట్లేనా..? :** ఛోక్సీ విషయంలో 2022లో భారత్ ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసును రద్దు చేసుకోవాల్సి వచ్చింది. అప్పట్లో అతడి న్యాయవాదులు కమిషన్ ఫర్ ది కంట్రోల్స్ ఆఫ్ ఇంటర్‌పోల్స్ ఫైల్స్ (సీసీఎఫ్)ను ఆశ్రయించారు. తమ క్లయింట్‌ను భారత్‌కు అప్పగిస్తే అతడి మానవ హక్కులను ఉల్లంఘించడంతో.. రాజకీయ వేధింపులకు పాల్పడతారన్నారు. భారత్‌కు అప్పగిస్తే వేధింపులకు ఆయుధంగా వాడుకొంటారన్నారు. దీంతో సీసీఎఫ్ రెడ్‌కార్నర్ నోటీసును తొలగించాల్సివచ్చింది. దీంతో భారత ప్రభుత్వం మరో మార్గాన్ని ఎంచుకొంది. ఛోక్సీపై ఇప్పటికే భారత అధికార యంత్రాంగం కనీసం రెండు ఓపెన్ ఎండెడ్ అరెస్ట్ వారెంట్లను అక్కడి అధికారులతో పంచుకొన్నాయి . వీటిని ముంబయి ప్రత్యేక న్యాయస్థానం 2018, 2022లో జారీ చేసింది. ఇది నేరగాళ్ల అప్పగింత ప్రక్రియలో మొదటి అడుగు. తాజాగా వారెంట్ ఆధారంగానే బెల్జియంలో అతడిని అరెస్టు చేశారు. దీంతో రెడ్‌కార్నర్ నోటీస్ ఒక్కటే అతడి అరెస్టుకు మార్గం కాదని భారత్ చెప్పినట్లైంది. అతడి అరెస్టుతో అప్పగింత ప్రక్రియకు మార్గం సుగమం అయింది. దీనికి సంబంధించిన పేపర్ వర్క్ జరుగుతోంది. ఈ క్రమంలో న్యాయస్థానాల్లో జరిగే పోరాటాల ఆధారంగా అతడు ఎంత వేగంగా భారత్‌కు వస్తాడనే అంశం ఆధారపడింది.



# కాంగ్రెస్ వల్లే అంబేద్కర్‌కు అవమానాలు

- ఓటు బ్యాంక్ వైరస్‌ను వ్యాప్తి చేస్తోంది
- హిసార్ నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానం
- హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్ ప్రారంభించిన ప్రధాని
- హర్యానా పర్యటనలో కాంగ్రెస్ పార్టీపై మోదీ తీవ్ర విమర్శలు

హర్యాణా: కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ వాళ్లను కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'వక్ఫ్ పేరుతో భారత్ లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లీం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లీం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లీంలు, పస్మాండ ముస్లీంలు, ముస్లీం మహిళలు, ముస్లీం వితంతు మహిళలు, ముస్లీం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

**'అంబేద్కర్ కలలను కాంగ్రెస్ పార్టీ నాశనం చేసింది' :**
కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్ ధన్ ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి ఉన్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు' అని మోదీ అన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు.

పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును



ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమ బెంగాల్లోని ముర్షిదాబాద్లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.








## కేరళ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలి: ప్రధాని మోదీ



దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. "డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలి" అని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు.

ఇదే అంశంపై ఇదివరకు అక్షయ్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2'ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. "నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను" అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్

## ఆటకు రాజకీయాలకు గట్టి లింక్



సినీతారలు, క్రీడా ప్రముఖులకు పబ్లిక్‌లో గ్లామర్, క్రేజ్ ఎక్కువ.ఈ పాపులారిటీని వాడుకొని మూవీస్, స్పోర్ట్స్ నుంచి పాలిటిక్స్‌కు షిఫ్ట్ అయిన వాళ్లు చాలా మందే ఉన్నారు. వాళ్లలో కొంత మంది మంచి సక్సెస్ అయ్యారు కూడా. అయితే ఫిల్మ్స్, స్పోర్ట్స్‌ను ఛరిష్మా కోసం బాగా వాడుకోవడం రాజకీయాల్లో కామనే. కానీ బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాత్రం ఓ స్పోర్ట్స్ ఈవెంట్‌ను కూడా పాలిటిక్స్ కోసం యూజ్ చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఆఖర్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పొత్తులపై క్లారిటీ ఇచ్చేందుకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025ను వినియోగించుకున్నారు నితీష్.

**క్లారిటీ వచ్చేసినట్లే.. :** నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) ఈసారి ఎన్నికల్లో సింగిల్‌గా పోటీ చేయనుందని, ఎన్‌డీఏ నుంచి ఆ పార్టీ వైదొలగడం ఖాయమని కొన్నాళ్లుగా రూమర్స్ వస్తున్నాయి. బీజేపీ పెద్దలు కూడా నితీష్‌ను పట్టించుకోవడం లేదని.. రాబోయే ఎలక్షన్స్‌లో కమలం పార్టీ కూడా ఒంటరిగా వెళ్లాలని పట్టుదలతో ఉందని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో జనతాదళ్-బీజేపీ పొత్తుపై ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇచ్చారు నితీష్. త్వరలో ఖేలో ఇండియా యూత్స్ గేమ్స్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మే 4న పాట్నాలో ఈ టోర్నమెంట్ లోగో, మస్కట్ శుభాంకర్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారని నితీష్ తెలిపారు.

**రూమర్స్‌కు చెక్ :** పేరుకే క్రీడల గురించి మాట్లాడినా.. నితీష్ ప్రకటన పొత్తు గురించేనని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. బీజేపీతో తమ బంధం బలంగా ఉందని, ప్రధాని మోదీతో భుజం భుజం కలిపి నడుస్తామని ఆయన క్లారిటీ ఇచ్చారని చెబుతున్నారు. పొత్తులపై రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు మోదీ ప్రస్తావన తీసుకొచ్చారని.. జనతాదళ్-బీజేపీ సంయుక్తంగా పోటీచేస్తే తిరిగి కూటమి సర్కారు అధికారంలోకి రావడం ఖాయమని ఎక్స్‌పర్ట్స్ జోస్యం చెబుతున్నారు. నితీష్‌ది మామూలు బుర్ర కాదు.. గేమ్స్‌ను రాజకీయాల కోసం భలే వాడుకున్నారని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, మే 4 నుంచి మే 15 వరకు బిహార్‌లోని పాట్నా, గయా, నలంద, భాగల్పూర్, బెగుసరాయ్‌లో ఖేలో ఇండియా గేమ్స్ జరగనున్నాయి. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 8,500 మంది అథ్లెట్లు, 1500 మంది టెక్నికల్ స్టాఫ్ పాల్గొననున్నారు.

# నిప్పుతో చెలగాటమాడొద్దు

- యూనస్‌కు హసీనా హెచ్చరిక
- భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా



ఢాకా: బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు

బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్ ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. "బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా..? మీరు నిప్పుతో చెలగాట మాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీ లీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి" అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈతరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. "ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలు చేస్తా" అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలాఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతో పాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంట్ జారీ అయింది.

# అమెరికాకు ఎగుమతులు నిలిపేసిన చైనా..!

- అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతులపై వేటు
- అమెరికా కంపెనీలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం

బీజింగ్: అమెరికా-చైనా మధ్య వాణిజ్యయుద్ధం మరింత తీవ్రమైంది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది.దీంతో పశ్చిమ దేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ,సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురుకానున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలను చైనా రూపొందిస్తోంది. అప్పటి వరకు చైనా పోర్టుల నుంచి మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేశారు. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ కథనంలో పేర్కొంది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కొన్ని కంపెనీలకు శాశ్వతంగా వీటి సరఫరా నిలిచిపోనుంది.

**చైనా నుంచి దిగుమతులే కీలకం..**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్యయుద్ధానికి ప్రతి స్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి బీజింగ్ వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం టారిఫ్ లను ట్రంప్ విధించారు. వీటిని కాకుండా పర్మినెంట్ మాగ్నెట్ల, ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేశారు. ఈ లోటును భర్తీ చేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరితే ఇలాంటి చర్యలు చేపడతామని బీజింగ్ ఎప్పటి నుంచో హెచ్చరిస్తోంది.

**ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలపై..**
చైనా తాజాగా చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపై ఉండనుంది. కీలక ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్ లో చైనా తనకున్న శక్తిని ఆయుధంగా వాడుతోంది. దీంతోపాటు ఎక్స్ పోర్ట్



లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్ హీడ్ మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్ పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్ ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు.

# బెంగాల్ హింసపై సుప్రీంకోర్టులో పిటిషన్..!

## నివారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని వినతి



వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చాక పశ్చిమ బెంగాల్‌లో గత కొద్ది రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. తీవ్ర స్థాయిలో హింస చెలరేగింది. ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, మాల్దా, హుగ్లీతో సహా ఇతర జిల్లాల్లో హింస చెలరేగింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఇక 200 మంది నిరసనకారులు అరెస్ట్ అయ్యారు. అయితే తాజాగా బెంగాల్ హింసపై దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. హింసను నివారించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్ కోరారు. ఈ దర్యాప్తును సుప్రీం ధర్మాసనమే పర్యవేక్షించాలని న్యాయవాది శశాంక్ శేఖర్ ఝా కోరారు. ప్రాణాలను కాపాడటానికి, హింసను నిరోధించడానికి సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత కొద్దిరోజులుగా బెంగాల్ నిరసనలతో అట్టుడుకుతోంది. ఎక్కువగా ముర్షిదాబాద్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రైల్వే ఆస్తులు ధ్వంసం, పోలీస్ వాహనాలకు నిప్పుపెట్టడం ఇలా అనేక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు.. లాఠీలకు పని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. అయినా కూడా పరిస్థితులు సద్దుమణగ లేదు. ఎక్కడో చోట ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే వక్ఫ్ చట్టాన్ని అమలు చేయమని ఇప్పటికే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. విభజన రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమని తెలిపారు. అయినా కూడా అల్లర్లు ఆగలేదు. పెద్ద ఎత్తున నిరసనలు చోటుచేసుకుని హింస చెలరేగింది.

# అయోధ్య రామాలయానికి బెదిరింపులు

- భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు
- ఆదివారం రాత్రి ట్రస్ట్ మెయిల్‌కు బెదిరింపు మెయిల్



అయోధ్య: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయోధ్య శ్రీరాముడికి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భద్రత సిబ్బందిని పెంచి పహారా కాస్తున్నారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్ ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా పేర్కొంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఆలయ పరిసరాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీలను సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ బెదిరింపు మెయిల్ తమిళనాడు నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై మాట్లాడిన ఓ సీనియర్ పోలీస్ అధికారి, విచారణ చేస్తున్నట్లు తెలిపారు. రాముడి ఆలయానికి ప్రమాదం ఉన్నట్లు ట్రస్టుకు అనుమానాస్పద మెయిల్ వచ్చినట్లు చెప్పారు. తమిళనాడు నుంచి ఇంగ్లీష్లో మెయిల్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే, అధికారికంగా పోలీసులతో పాటు ట్రస్ట్ ఎలాంటి ప్రకటన చేయలేదు.

**అనేక సార్లు బెదిరింపులు**
కాగా, అంతకుముందు కూడా ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. రామ మందిరాన్ని బాంబులు పెట్టి పేల్చేస్తామంటూ ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూ బెదిరించాడు. బిహార్ భగల్పూర్కు చెందిన మక్సూద్ అన్సారీ సైతం RDX పెట్టి పేలుస్తానంటూ బెదిరించాడు.

**శ్రీరామ నవమికి పోటెత్తిన భక్తులు**
ఇటీవలె అయోధ్యలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి కావడంతో స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠం బందోబస్తును ఏర్పాటు చేశారు. మరోవైపు శ్రీరామ నవమి రోజున ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై 'సూర్య తిలకం పడ్డాయి. దీనిని చూసిన భక్తులు పరవశించారు. ఇందుకోసం గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు పడేందుకు మూడో అంతస్తులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# బిజాపూర్‌లో 5 ఐఈడీలు స్వాధీనం

## భద్రతా బలగాలకు తప్పిన భారీ ముప్పు

బిజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో నక్సలైట్లు అమర్చిన 5 ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లను భద్రతా బలగాలు సోమవారంనాడు స్వాధీనం చేసుకున్నారు. దీంతో భద్రతా బలగాలకు భారీ ముప్పు తప్పింది. మాంకెలి గ్రామం సమీపంలో డర్ట్ ట్రాక్‌పై ఈ ఐఈడీలు కనిపించాయి.

ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాలు (సీఏఎఫ్), స్థానిక పోలీసులు సంయుక్తంగా డీమైనింగ్ ఆపరేషన్ జరుపుతుండగా ఐఈడీలు లభ్యమైనట్టు పోలీసు అధికారులు తెలిపారు. వీటిలో మూడు ఐఈడీలు 2 కిలోల చొప్పున బరువు కలిగి ఉన్నాయని, బీర్ బాటిళ్లలో వాటిలో అమర్చారని చెప్పారు. మరో రెండు ఐఈడీలు 3, 5 కిలోల చొప్పున స్టీల్ టిఫెన్స్ బాక్సుల్లో అమర్చి ఉన్నట్టు తెలిపారు. భూమికి 3 నుంచి 5 మీటర్ల లోపల వీటిని అమర్చి కమాండ్ స్విచ్ మెకానిజంతో పేల్చేస్తారని, భద్రతా బలగాలను టార్గెట్‌గా చేసుకుని వీటిని అమర్చారని ఆయన చెప్పారు. సకాలంలో వీటిని కనుగొనడంతో బలగాలకు భారీ ప్రమాదం తప్పిందని వివరించారు. బస్తర్‌లోని రిమోట్ ఏరియాల్లో పెట్రోలింగ్ చేసే భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని రోడ్లు, అటవీ మార్గాల్లో ఈ ఐఈడీలను మావోయిస్టులు తరచు అమరుస్తుంటారు. అయితే వీటివల్ల భద్రతా బలగాలే కాకుండా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గతంలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమసమాజ స్థాపనకోసం.. బడుగు, బలహీన వర్గాల్లో వెలుగులు నింపడం కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ అధ్యక్షులు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కేంద్ర కార్యాలయంలో భారత జాతి గర్వించే మహనీయుడి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రాంతాలకు, కులాలకు, మాతాలకు అతీతంగా అందరూ ఒకే తాటిపై నడిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్పవ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. నాడు రాజ్యాంగాన్ని ఎవరు రాస్తారని దేశమంతా సంకోచంలో ఉన్నప్పుడు నాటి గవర్నర్ జర్నల్ మౌంట్ బాటన్ దానికి అంబేద్కర్ సమర్థుడని ఆయన్ను సూచించారు.. దానికి తగినట్లుగానే సమసమాజమే లక్ష్యంగా.. సమానత్వం, అందరికి స్వేచ్ఛతో పాటు.. ప్రపంచం మెచ్చుకునే లిఖిత రాజ్యాంగాన్ని ఆయన మనకు అందించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ.. పేదల ఉన్నతికోసం పుట్టిన పార్టీ టీడీపీ. నాడు ఎన్టీఆర్.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబులు... అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. పేదల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నారు. చరిత్రలో కొంతమందిని మాత్రమే ప్రజలు గుర్తుంచుకుంటారు. 134 సంవత్సరాలు అయినా వాడ వాడ లా, గ్రామ గ్రామాన ప్రతి మనిషి స్మరించుకుంటున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, దేశాలకు అతీతంగా అందరి మనసులను చూరగొన్న గొప్ప నాయకుడు అంబేద్కర్. ఆయన మార్గం మానవాళికి అనుసరణీయం. అటు వంటి గొప్ప వ్యక్తికి భారత రత్న ఇవ్వడానికి కాంగ్రెస్ ఆలస్యం చేస్తే.. నాడు నేషనల్ యునైటెడ్ ఫ్రంట్ ను తీసుకు వచ్చి ఎన్టీఆర్ గారు అంబేద్కర్ కు భార రత్న ఇచ్చేందుకు కృషి చేశారు.

# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం



● ఎస్సీ పిల్లలకు అత్యున్నతమైన విద్య అందించడమే లక్ష్యం ● మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం ● గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేస్తే... మేము నిర్మిస్తున్నాం ● దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్ ● అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది ● అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ● ప్రభుత్వ సాయంతో నాడు విదేశాల్లో చదివి, నేడు ఉద్యోగం చేస్తున్న వారితో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత పాలకులు కక్షపూరితంగా అమరావతిని నాశనం చేశారని, ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు అన్నారు. తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

**భారత ప్రజాస్వామ్యానికి దశ– దిశ చూపిన అంబేద్కర్**



1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. సామాజిక న్యాయం, మౌలికహక్కులు, సమానత్వం గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగం ఒక పేపరో, పుస్తకం కాదు... పవిత్రమైన గ్రంథం. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్. ఆయన ఏ ఒక్కరి వ్యక్తో, ఓ వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివాడు.

**దళితుల సంక్షేమం టీడీపీతోనే**

పార్టీ ఆవిర్భావం నుంచి దళితుల సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తోంది. 2002లో ముందగుడు కార్యక్రమం పెట్టాం. స్టడీ సెంటర్లు పెట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలను చదవించాం. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా పేద విద్యార్థులను చదివిస్తాం. ఈ పథకాన్ని మరింత మెరుగుపరుస్తాం. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 15 లక్షలు, బీసీ, ఈబీసీ, కావు, మైనారిటీ విద్యార్థులకు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేశాం. సుమారు 7 వేల మందిని చదివించాం. ఇందుకోసం రూ. 467 కోట్లు వెచ్చించాం. 2014-2019 మధ్య 619 మంది ఎస్సీ విద్యార్థులకు, 55 మంది ఎస్టీ విద్యార్థులను చదివించాం. ఇందుకోసం రూ. 50 కోట్లు వ్యయం చేశాం. గత ప్రభుత్వం కేవలం 430 మందినే చదివించింది. దీన్నిబట్టి పేదలపై వారికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ ప్లాన్ తెచ్చాం. ఎస్సీ రైతుల కోసం రూ. 1,300 కోట్లు, హార్టికల్చర్ రంగంలోని ఎస్సీల కోసం రూ. 130 కోట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ. 1,253 కోట్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ. 1,200 కోట్లు, జలజీవన్ మిషన్ కింద రూ. 478 కోట్లు ఖర్చు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ.1,331 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ. యూనిట్ కు 2.09 పైసలు ఇస్తాం. దీనివల్ల మీ ఆదాయం పెరుగుతుంది. నెలకు మీరు 100 యూనిట్లు ఇస్తే రూ. 210 రూపాయిలు మీ అకౌంట్ లో పడతాయి. ఏడాదికి రూ.2500 నుంచి 3000 వేల వరకూ అదనపు ఆదాయం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తాం. ఇందుకోసం రూ. 780 కోట్లు ఇందుకు ఖర్చువుతుంది. ఏ సమాజం వురోగతి అయినా ఆ సమాజంలోని బలహీన వర్గాల వురోగతిపై ఆధారపడుతుందని అంబేద్కర్ అన్నారు. ఒక ప్రముఖ వ్యక్తికి గొప్ప వ్యక్తికి వ్యత్యాసం ఏమంటే గొప్పవ్యక్తి సమాజసేవకుడిగా ఉండేందుకు సిద్ధపడతాడు.

# దేశ గతిని మార్చిన మహోన్నతుడు అంబేద్కర్

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : :దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమె ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశవు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాదించిన మహనీయుడు అంబేద్కర్ అని మంత్రి తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ...1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారత రత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ 1956 డిసెంబరు 6న కన్నుమూశారన్నారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు... సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4కు శ్రీకారం చుట్టారని మంత్రి సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందించిన అతి పెద్ద ఆస్తి రాజ్యాంగం

● అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

● ఏడాది లోపు అద్దంకిలో లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన మంత్రి



అద్దంకి: భారతీయులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన అతిపెద్ద ఆస్తి రాజ్యాంగమే అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం నాడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. నియోజకవర్గంలోని నంబూరువారిపాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... సమాజంలో ఉన్న అసమాన తలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు. దీనిని గుర్తించిన డా. బీఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారత దేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్దపీట వేసినట్లు తెలిపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి గొట్టిపాటి వివరించారు.

దేశం గర్వించదగ్గ నాయ కుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని మంత్రి గొట్టిపాటి తెలిపారు. జాతీయ నాయ కుడైన డా. బీఆర్ అంబేద్కర్ ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదని అన్నారు. ఆయన అనుసరించిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన డా. అంబేద్కర్

● రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాజిక సంస్కర్త, విద్యావేత్త, న్యాయవేత్త భీంరావ్ రాంజీ (డా.బాబా సాహెబ్ అంబేద్కర్) సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వామం పరిఢవిల్లడానికి దోహదపడిందని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, విద్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ మహనీయుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ప్రభుత్వాలు అందిసున్న పాలన, పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విలువలు, సూత్రాలు ముఖ్య కారణమయ్యాయన్నారు. సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకొని అంబేద్కర్ రాజ్యాంగ రచన చేయడం జరిగిందన్నారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే మనది భిన్నమైన రాజ్యాంగమన్నారు. బడుగు, బలహీన, పేద, నిరుపేద వర్గాల ఉన్నతికి వీలు కలిగేలాగా ఎంతో విపులంగా రాజ్యాంగాన్ని రచించారన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి విశిష్ట సేవలందించారన్నారు. మహిళల హక్కులు, సాధికారిత, విద్యపై ఆయనకు ఉన్న అవగాహన ఎంతో కీలకమన్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం, ఆ సమాజం తప్పక అభివృద్ధి సాధిస్తుందన్న అంబేద్కర్ ఆశయాలు మనం భవిష్యత్తు తరాలకు అందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను భావితరాలు గుర్తించుకునేలా పంచ తీర్థాల పేరుతో ఐదు ప్రత్యేక స్మృతి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 102వ రాజ్యాంగ చట్ట సవరణ ద్వారా వెనుకబడిన వర్గాలకు, 104వ చట్ట సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు, 105వ చట్ట సవరణ ద్వారా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం బలహీన వర్గాల జనాభాకు అండగా నిలిచేందుకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సమాజంలో జీరో పావర్టీని సాధించడానికి కృషి చేస్తోందన్నారు. ప్రజల్లో దాన స్ఫూర్తిని వినియోగించుకుని ప్రభుత్వం, ప్రైవేట్, పబ్లిక్, పీపుల్స్ భాగస్వామ్యంతో పి4 విధానం ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో పేదరికాన్ని నిర్మూలించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో అత్యున్నత స్థాయికి ఎదిగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఆయా వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ రచనలను భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచేలాగా వాటిని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గొప్ప సంస్కర్త, న్యాయకోవిదుడు, ఆర్థికవేత్త, గొప్ప జర్నలిస్ట్ గా డా.బి.ఆర్. అంబేద్కర్ రచనలు చదవడానికి మన జీవితకాలం సరిపోదన్నారు. అంబేద్కర్ ఆశయాల నుంచి స్ఫూర్తిగా తీసుకుంటే ఉన్నత శిఖరాలనెనా అధిరోహించగలుగుతామని డా.లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పౌండేషన్ అభ్యక్షులు డా.జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయుకులు జి.కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్.బాలజీ, బి. దేవదాస్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బి.ఆర్. అంబేద్కర్ అసమాన నాయకుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు భారతదేశ సామాజిక, రాజకీయ చరిత్రలో ఒక అసమానమైన నాయకుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ శాసన మండలి సభ్యులు జూపూడి ప్రభాకరరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన శక్తివంతమైన వ్యక్తి. చిన్ననాటి నుండి కులవివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ విద్యను తన ఆయుధంగా ఉపయోగించి సామాజిక మార్పుకు నాంది పలికారన్నారు.. కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలలో విద్యను అధిగమించి, దళిత మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన వెలుగు చూపారు. ఆయన సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కలిగి ఉండాలి అనే తన ఆశయాన్ని రాజ్యాంగంలో ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 17 వంటి నిబంధనల ద్వారా మలచగలిగారని కొనియాడారు.

## డాక్టర్ అంబేద్కర్‌కు పలువురు నివాళులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు నివాళులర్పిస్తూ ట్వీట్లు చేశారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం చంద్రబాబుఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది అని భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అన్నారని, ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి వునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని, దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని చంద్రబాబు ట్వీట్ చేశారు.

**అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం పవన్ కల్యాణ్**

బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమాభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తామని తెలియజేస్తూ, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానంటూ పవన్ ట్వీట్ చేశారు. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనుకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్నారు.

## అమరావతిలో మళ్లీ భూసమీకరణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధానిలో మరోసారి భూసమీకరణ చేపట్టేందుకు కూటమి సర్కార్ సిద్ధమవుతోంది. గతంలో 36 వేల ఎకరాల భూముల్ని రైతుల నుంచి తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా 44 వేల ఎకరాలు సేకరిస్తామని చెబుతోంది. అయి తే దీనిపై అమరావతిలో గతంలో భూము లిచ్చిన రైతుల దగ్గరి నుంచి రాజకీయ పార్టీల వరకూ సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అమరావతిలో రెండో విడత భూసమీకరణపై విమర్శలే అధికంగా వస్తున్నాయి. అమరావతి కోసం 35 వేల ఎకరాలు త్యాగం చేసిన ఫేజ్ 1 రైతులు అంతా ఆనందంగా ఉన్నారా? అని ప్రముఖ సర్వే నివుణుడు ప్రవీణ్ వుల్లట చంద్రబాబు ప్రభుత్వా న్ని ప్రశ్నించారు. ఇప్పుడు ఫేజ్ 2కి వెళ్తున్నారు.. పైగా రైతులే వచ్చి తీసుకోండి అని ఒత్తిడి చేస్తున్నారట.. ఇది కూటమి సర్కారుకు బూమెరాంగ్ అవుతుందేమో చూసుకోండపి ఒక సర్వే సంస్థ ప్రతినిధి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏదేమైనా ప్రభుత్వాల మధ్య సామాన్య రైతులు నలిగి నాశనం అవుతున్నారనే విమర్శలు అధికంగా వస్తున్నాయి.. ఇప్పటివరకు అభివృద్ధి చేసింది ఎంత? అసలు రాజధాని కోసం భూములు నిజంగానే అవసరమా? లేకపోతే అప్పు సంపాదించే వ్యూహంలో భాగమా ? అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఈసారి అవసరం లేకపోయినా భూసమీకరణకు వెళ్తోందన్న అభిప్రాయం వినపడుతోంది. దీంతో ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో మరింత రచ్చ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## హైదరాబాద్‌కు కొడాలి నాని

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నేత కొడాలి నాని ఆరోగ్యం పైన కీలక అప్డేట్ అందుతోంది. గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ముంబాయిలోని నాని ఆరోగ్యం పై వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నానికి గుండె శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్ లో చీఫ్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండే నేతృత్వంలో బైపాస్ సర్జరీ నిర్వహించారు. సర్జరీ తరువాత కొడాలి నాని క్రమేణా కోలుకుంటున్నారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లా డారు. జగన్ సూచనల మేరకు మాజీ మంత్రి ముంబాయి వెళ్లారు. గుండె ఆపరేషన్ తరువాత కొడాలి నాని ఆరోగ్యం నిలకడగా ఉంది. సర్జరీ తరువాత పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఐసీయూ నుంచి సాధారణ రూమ్ కు తరలించారు. కొడాలి నాని తిరిగి కోలుకుంటున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఆస్పత్రిలోనే నెమ్మదిగా నడిపించినట్లు నాని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. కొడాలి నాని ఈ నెల 19 లేదా 20న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. హైదరాబాద్ లోని ఏజీఐ లో భవిష్యత్ చికిత్స తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం కొడాలి నాని కోలుకోవటంతో.. మరి కొంత కాలం హైదరాబాద్ లోనే ఉండనున్నారు. వచ్చే నెల మరోసారి ముంబాయి ఆస్పత్రిలో చెకప్ కోసం వెళ్లాల్సి ఉంటుందని తెలుస్తోంది.

## ఏపీలో ఐదుచోట్ల రోప్ వేలు

### డిపీఆర్ కోసం టెండర్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఐదు చోట్ల రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. ఏపీలో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారీలో కన్సల్టెన్సీ సర్వీసుల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు నేషనల్ హైవేస్ ఏపీలోని ఐదు ప్రాంతాల్లో రోప్‌వే ప్రాజెక్టుల నిర్మాణానికి గానూ డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఈ ఐదులో చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం, కర్నూలు అహోబిలం దేవస్థానం, పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ, విజయవాడలోని భవానీ ద్వీపం, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద దిగువ ఆలయం నుంచి హిల్ టాప్ వరకూ 0.68 కిలోమీటర్ల మేర రోప్‌వే నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. అలాగే అహోబిలం దేవస్థానం వద్ద.. ఎగువ అహోబిలం నుంచి జ్వాల నరసింహస్వామి ఆలయం వరకూ 1.28 కిలోమీటర్లు.. కోటప్పకొండ వద్ద కొండ దిగువ నుంచి ఎగువకు, పాత దేవాలయం వరకూ 1.23 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. అలాగే విజయవాడలో కృష్ణా నది మీదుగా బెర్మ్ పార్క్ నుంచి భవానీ ఐలాండ్ వరకూ 0.85 కిలోమీటర్ల మేరకు రోప్‌వే నిర్మించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద ఆలయం ముందు నుంచి శిఖరాగ్రం వరకూ 0.25 కిలోమీటర్లు రోప్‌వే ఏర్పాటు చేయాలనే ఆలోచనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవల కోసం నేషనల్ హైవేస్ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. మరోవైపు ఏపీలోని 25 పర్యాటక ప్రాంతాల్లో రోప్‌వేల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే.



# పెళ్లికి బై...బై....

**ఏళ్ల తరబడి ప్రయత్నాలు చేస్తున్నా కుదరని సంబంధాలు**
**ఉద్యోగం, సంపాదన ఉన్నా అమ్మాయి దొరకని పరిస్థితి**
**దీంతో ఒంటరి జీవితంకే ప్రాధాన్యత ఇస్తున్న యువత**
**వయసు దాటిపోతుండడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన**
**పెరిగిపోతున్న పెళ్లికాని ప్రసాదులు**

**ఒకప్పుడు అబ్బాయి గుణగణాలు, కుటుంబం గురించి తెలుసుకుని పిల్లనిచ్చేవారు. కానీ, ఇప్పుడు అబ్బాయి ఏం చదువుకున్నాడు?, ఏ కంపెనీలో పనిచేస్తున్నాడు?, ఎంత సంపాదిస్తున్నాడు? అన్న అంశాలను చూస్తున్నారు. దీంతో యువకులకు పెళ్లి కావడం ఒకింత కష్టంగా మారుతోంది. గతంలో 25, 26 ఏళ్లు వచ్చేసరికి అబ్బాయిల్లో దాదాపు 80 శాతం మందికి పెళ్లిళ్లు అయిపోయేవి. కానీ, గడిచిన కొన్నాళ్లుగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రెండు, మూడేళ్ల నుంచి సంబంధాలు చూస్తున్నా పెళ్లిళ్లు కావడం లేదు. దీంతో 30 ఏళ్లు దాటిన పెళ్లికాని ప్రసాద్ల సంఖ్య పెరిగిపోతోంది. అన్ని సామాజిక వర్గాల్లోనూ ఇదే సమస్య నెలకొంది. అబ్బాయికి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు ఒక పెద్ద యజ్ఞమే చేయాల్సి వస్తోంది. అయినా ఫలితం దక్కటం లేదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

భారత దేశంలోని ఈ తరం యువత గత తరాలతో పోలిస్తే వివాహం వైపు పెద్దగ సుముఖంగా ఉండటం లేదు. సాంఘిక, ఆర్థిక, సాంకేతిక మరియు సాంస్కృతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు యువత యొక్క ఆలోచనలు, ప్రవర్తనలు మరియు అభిరుచులను ప్రభావితం చేస్తున్నాయి.సమాజంలో జరిగే పరిణామాలకు అనుగుణంగా యువతలో మార్పులు వస్తూ ఉండటం సహజంగా జరిగేదే! స్వాతంత్ర్య ఉద్యమంలో యువ నాయకుల పాత్ర విశేషంగా ఉందిబీ భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి నాయకులు యువతను ప్రేరేపించారు.అప్పట్లో యువతలో ఎక్కువమంది దేశం కోసం వివాహం వద్దనుకున్నవారు ఉన్నారు. ఆ పరిస్థితికి ఇప్పటి పరిస్థితికి చాలా తేడా ఉంది.

ప్రస్తుత తరంలో, యువత సాంకేతిక పరిజ్ఞానం, గ్లోబలైజేషన్,ఆధునికత ఒరవడిలో కొట్టుకుపోతున్నారు. . ఇంటర్నెట్ మరియు డిజిటల్ మీడియా ద్వారా ప్రపంచంతో సంబంధం ఏర్పరచుకుంటున్నారు. ఈ మార్పులు యువత యొక్క ఆలోచనలను , ప్రవర్తనలను ప్రభావితం చేస్తున్నాయి.

గతంలో, భారతీయ కుటుంబాలు సాధారణంగా ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి, కానీ ప్రస్తుత యువత వ్యక్తిగత స్వతంత్రతను ప్రాధాన్యత ఇస్తున్నారు. దీని ఫలితంగా, చిన్న కుటుంబాల సంఖ్య పెరుగుతోంది. ఈ మార్పు యువతలో ముఖ్యంగా కుటుంబం పట్ల ఉండే అభిప్రాయాల్లో మార్పుకి ఒక బీజమయ్యింది. ఇలాంటి వాతావరణంలో ఎక్కువ వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత ఇచ్చే ధోరణులు ఎక్కువయ్యాయి.ఒకప్పటి యువత వివాహాన్ని కుటుంబ బాధ్యతగా భావించేవారు, కానీ ప్రస్తుత యువత అందుకే ముందు వ్యక్తిగత అభిరుచులుకెరీర్ కే అగ్రతాంబూలం ఇస్తున్నారు. . దీని ఫలితంగా వివాహం పట్ల ఆసక్తి తగ్గుతుంది, వివాహ వయస్సు మించిపోతుంది,అంతకుమించిన విషయం ఏమిటంటే వివాహం కాకపోవడాన్ని పెద్దగా యువత కూడా పట్టించుకోవడం లేదు.

గతంలో, యువత కుటుంబ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో భాగంగా పనిచేస్తే, ప్రస్తుత యువత ఆర్థిక స్వతంత్రతను పొందేందుకు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు.ఇది నేటి యువతకు ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చేస్తుంది. ఈ కారణాలన్ని కూడా సమాజంలో కుటుంబ విలువల్లో మార్పుల వల్ల సంభవించినవే.



ఇకపోతే ఇప్పటి యువతను పట్టిపీడిస్తున్న భూతం ఆన్ లైన్ జీవితం. యువత ఎక్కువగా ఆన్లైన్ ప్రపంచంలోనే జీవించడంతో, నిజమైన జీవిత అనుభవాలు కోల్పోతున్నారు. ఫేక్ ఐడెంటిటీలు, కృతిమ ప్రేమలు, నకిలీ స్టేటస్లు వాస్తవాన్ని మరచిపోవడానికి దారి తీస్తున్నాయి.సగటున ఒక యువకుడు రోజుకు 4-6 గంటల సమయం సోషల్ మీడియాలో గడుపుతున్నాడు.ఇది యువతను ఎక్కువగా ఒంటరిగా జీవితం గడపటానికి, ఎవరితో సంబంధం లేకుండా తానె ఒక ద్వీపంలా బతికేలా చేస్తుంది.

ఈ మధ్య భారత్లో యువత మధ్య కో-లివింగ్ మరియు డేటింగ్ సంస్కృతి పెరుగుతున్నాయి. ఈ మార్పులు కుటుంబ విలువలపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి.భారత్లో, ప్రత్యేకంగా హైదరాబాద్ వంటి నగరాల్లో కో-లివింగ్ సంస్కృతి వేగంగా విస్తరిస్తోంది. ఇక్కడ యువత సౌకర్యవంతమైన నివాస స్థలాలను కోరుకుంటున్నారు, అందులో వ్యక్తిగత గదులు, పంచుకున్న వంటగదులు, వర్క్ స్పేస్లు, హై స్పీడ్ ఇంటర్నెట్ వంటి సదుపాయాలు ఉంటాయి. కో-లివింగ్ స్పేస్లు సమాజ భావనను ప్రోత్సహించాయి, కానీ కొన్ని సందర్భాల్లో నైతిక విలువలకు విరుద్ధంగా మార్పులు కూడా కనిపిస్తున్నాయి. దీని వల్ల యువత వివాహం మరియు కుటుంబ నిర్మాణంపై తక్కువ ఆసక్తి చూపుతున్నారు. వివాహం ఆలస్యం అవ్వడం లేదా పూర్తిగా నిరాకరించడం జరుగుతూ ఉంది.



వివాహం వల్ల తమ స్వేచ్ఛ అన్ని విషయాల్లో తగ్గిపోతుందన్న భావన కూడా యువతలో వివాహం పట్ల విముఖత కలిగేలా చేస్తుంది. వన్ నైట్ స్టాండ్స్ ,కో లివింగ్ ,డేటింగ్ వంటివి యువతకు శారీరక సంబంధాన్ని మాత్రమే స్త్రీ -పురుషుల మధ్య ఉండే అవసరంగా భావించేలా చేస్తుంది. దీని వల్ల కుటుంబం పట్ల కానీ, మానసికంగా జీవితాంతం తోడు ఉండే వ్యక్తీ కోసం కానీ యువత ఆలోచించడం లేదు. దీనికి తోడు పెరుగుతున్న ఖర్చులు,మారని జీవన విధానం కూడా యువతను పెళ్ళి అనే బాధ్యతను తీసుకోవడానికి సంకోచించేలా చేస్తున్నాయి.

ఈ మధ్యే భారతదేశంలో కూడా డింక్ కాన్సెప్ట్ పట్ల యువత ఆకర్షితులు అవుతున్నారు. డింక్ అంటే డ్యుయల్ ఇన్కం నో కిడ్స్. పిల్లల బాధ్యత లేకుండా భార్యాభర్తలు ఇద్దరూ సంపాదించుకుంటూ జీవితం గడిపెయ్యడమే డింక్ అంటే. ఈ సంస్కృతి వల్ల జీవితాన్ని పూర్తిగా అనుభవించవచ్చు అనే అభిప్రాయం,అలాగే ఇది నైతిక విలువలకు విరుద్ధం కాదుబీ అంతే కాకుండా ఎప్పటికి ఆర్థిక భద్రత ఎక్కువ,బాధ్యతలు తక్కువ అనే భావజాలం తో ఈ సంస్కృతి వైపు కూడా యువత ఆసక్తి చూపిస్తున్నారు.

భారతదేశంలో కుటుంబ వ్యవస్థ చాలా పటిష్టమైనది. ఆ వ్యవస్థ మూలాలు వివాహ వ్యవస్థలోనే ఉన్నాయి. దేశానికి వెన్నెముక అయిన యువత ఈ వివాహాల పట్ల అనాసక్తి కలిగి ఉండటం మాత్రం ఆహ్వానించదగిన విషయం కాదు. దీని వల్ల పూర్తిగా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. పోనుపోనూ భవిష్యత్తులో యువ జనాభా తగ్గిపోతుంది. అంతే కాకుండా కుటుంబ విలువలు,బాధ్యతల పట్ల యువతకు ఆసక్తి కూడా ఉండకుండా పోతుంది. విచ్చలవిడితనం,మితిమీరిన లైంగిక స్వేచ్ఛ యువత జీవితాలను నాశనం చేస్తాయి.

యువతే దేశాన్ని నిర్మించే సారథులు కనుక వారి జీవన విధానం, విలువలు యావత్ దేశాన్నే ప్రభావితం చేస్తాయి. ఇప్పుడు భారత్ రాజకీయంగా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతున్న క్రమంలో భారత దేశ మూలాలైన కుటుంబ వ్యవస్థ కుప్పకూలిపోకుండా ఉండాలంటే యువత ఆలోచనా ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. భారత సంస్కృతికి కూడా భారత యువత వారసులుగా ఉండాల్సిన అవసరం ఉంది. దానికి ముందడుగు ఈ విష సంబంధాల నుండి బయటపడి, వివాహ వ్యవస్థ వైపు మరలడమే.

**తేజస్వి - హైదరాబాద్**



## మల్లేశ్వరి సినిమాలో వెంకటేష్ లా




వెంకటేష్ నటించిన మల్లీశ్వరి సినిమా గుర్తుందా, అందులో కథానాయకుడు బ్యాంకులో పని చేస్తుంటాడు. పెళ్లి కాకపోవడంతో కొలీగ్స్ అంతా పెళ్లికాని ప్రసాద్ అంటూ ఆటపట్టించడం తెలిసిందే. బ్యాంకుకు వచ్చే అమ్మాయిలకు పెళ్లి అయిందో కాలేదో అంటూ కాళ్ల మెట్టెలు చూస్తూంటాడు అచ్చం వెంకటేష్ పరిస్థితే కొంతమంది యువకులకు ఎదురవుతోంది. 30 ప్లస్ వచ్చినా పెళ్లిళ్లు కావడం లేదు. రాష్ట్రంలో ఎక్కువగా రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ సామాజిక వర్గంలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. వీరు సొంతకులంలో చేసుకోవడానికి అమ్మాయిలు దొరకడం లేదు. దారుణంగా పడిపోతున్న లింగనిష్పత్తినే దీనికి కారణం. ప్రతి వెయ్యి మంది మగ పిల్లలకు కేవలం 928మంది మాత్రమే ఆడ పిల్లలున్నారు. ఈ తగ్గుదల ఇలాగే కొనసాగితే భవిష్యత్లో ఆడ పిల్లల కొరత మరింత పెరిగే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు

## అమ్మాయిల ఇష్టాల్లో మార్పు ఓ కారణం



ఇప్పుడు అన్ని కులాల్లో అమ్మాయిల కొరత ఉంది. అమ్మాయిల ఇష్టాల్లో మార్పు వచ్చింది. దీంతో పెళ్లికాని అబ్బాయిలు పెరిగిపోతున్నారు. ఈ పరిస్థితిలో అబ్బాయిలు కాంప్రమైజ్ అవక తప్పనిసరి పరిస్థితి నెలకొంది. గతంలో తల్లిదండ్రులు చెబితే అమ్మాయిలు సంబంధం ఒప్పుకునేవారు. ఇప్పుడు తల్లిదండ్రులకు నచ్చినా తమకు నచ్చలేదని రిజెక్ట్ చేస్తున్నారు. అధిక శాతం అమ్మాయిలు ఎన్నారై, సాఫ్ట్వేర్ , ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న అబ్బాయిల వైపు మొగ్గు చూపతున్నారు. భూములు, ఆస్తులు ఉండాలని కోరుకుంటున్నారు. జాతకాలు , నక్షత్రాలు చూస్తున్నారు. ఎన్నో సంబంధాలు చూస్తే తప్ప అమ్మాయిలు ఒకే చేయడం లేదు. ఇక అమ్మాయిలు దొరకక కస్తుర్బా మెమోరియల్ ట్రస్ట్ తోపాటు అనాథశ్రమాలలో ఉండే అమ్మాయిలను కూడా పెళ్లి చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. పెళ్లికాని ప్రసాదులను తగ్గించాలంటే భవిష్యత్లో స్త్రీ పురుష నిష్పత్తిలో పూర్తిగా మార్పు రావాల్సిన అవసరం ఉంది.

# చెన్నై వరుస పరాజయాలకు బ్రేక్

## లఖ్నవూపై 5 వికెట్ల తేడాతో విజయం







లఖ్నవూ: ఐపీఎల్ 18 లో చెన్నై సూపర్ కింగ్స్ వరుస పరాజయాలకు బ్రేక్ పడింది. లఖ్నవూ సూపర్ జెయింట్స్ జరిగిన మ్యాచ్లో ధోనీ సేన 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత లఖ్నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. కెప్టెన్ రిషబ్ పంత్ (63) అర్ధశతకంతో అలరించాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన చెన్నై 19.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో శివమ్ దూబె (43లి), రచిన్ రవీంద్ర (37), షేక్ రషీద్ (27), ధోనీ (26లి) రాణించారు. లఖ్నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ 2, అవేశ్ ఖాన్, మార్క్రమ్, దిగ్వేశ్ ఒక్కో వికెట్ తీశారు.

తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్నవూ తొలి ఓవర్లోనే షాక్ తగిలింది. ఖలీల్ బౌలింగ్లో చివరి బంతికి మార్క్రమ్ (6) క్యాచ్ ఔటయ్యాడు. నాలుగో ఓవర్లో హిట్టర్ పూరన్ (8) అన్షుల్ కంబోజ్కు వికెట్ల ముందు దొరికిపోయాడు. ఈ దశలో మరో ఓపెనర్ మిచెల్ మార్ష్ (30: 25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సు)తో జట్టు కట్టిన రిషబ్ పంత్ (63: 49 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సు) ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. ఖలీల్ వేసిన ఐదో ఓవర్లో మార్ష్ వరుసగా ఫోర్, సిక్స్ బాదడంతో లఖ్నవూ ఇన్నింగ్స్కు కాస్త ఊపు వచ్చింది. మరో వికెట్ పడకుండా వీరు జాగ్రత్తగా ఆడారు. అయితే పదో ఓవర్లలో 73 పరుగుల వద్ద ఈ జోడీని జడేజా విడదీశాడు. మిచెల్ మార్ష్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఆయుష్ బదోనీ (22: 17 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్సు), అబ్దుల్ సమద్ (20: 11 బంతుల్లో 2 సిక్సు)తో కలిసి రిషబ్ విలువైన ఇన్నింగ్స్ను నిర్మించాడు. 15 ఓవర్లకు ఆ జట్టు 109/4 నిలిచిన లఖ్నవూ.. చివరి ఐదు ఓవర్లలో 57 పరుగులు చేసింది. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా 2, పతిరన 2, ఖలీల్ అహ్మద్, అన్షుల్ చెరో వికెట్ తీశారు

**ఆట సరళిని ఓ సారి పరిశీలిస్తే....**
**సీఎస్కే ఘన విజయం**

ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు తిరిగి గెలుపు బాట పట్టింది. ఎక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో 5 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. ఈ విజయంలో కెప్టెన్ ఎంఎస్ ధోని కీలక పాత్ర పోషించాడు. ధోని కేవలం 11 బంతుల్లోనే 4 ఫోర్లు, 1 సిక్స్తో 26 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు శివమ్ దూబే(43 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ను ఆడారు. ఫలితంగా 167 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లలో చేధించింది.

18 ఓవర్లకు స్కోర్: 143/5
18 ఓవర్లు ముగిసే సరికి సీఎస్కే 5 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. క్రీజులో శివమ్ దూబే(26), ధోని(20) ఉన్నారు.

16 ఓవర్లకు సీఎస్కే స్కోర్: 127/5
16 ఓవర్లు ముగిసే సరికి సీఎస్కే 5 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. క్రీజులో శివమ్ దూబే(19), ధోని(9) ఉన్నారు. సీఎస్కే విజయానికి 24 బంతుల్లో 44 పరుగులు కావాలి.

**సీఎస్కే నాలుగో వికెట్ డౌన్..**
జడేజా రూపంలో సీఎస్కే నాలుగో వికెట్ కోల్పోయింది. 7 పరుగులు చేసిన జడేజా.. రవి బిష్ణోయ్ బౌలింగ్లో ఔటయ్యాడు. 13 ఓవర్లు ముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది.

రవీంద్ర ఔట్..
రచిన్ రవీంద్ర రూపంలో సీఎస్కే రెండో వికెట్ కోల్పోయింది. 37 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర.. మార్క్రమ్ బౌలింగ్లో ఔటయ్యాడు. 8 ఓవర్లు ముగిసే సరికి సీఎస్కే రెండు వికెట్ల నష్టానికి 74 పరుగులు చేసింది.

సీఎస్కే తొలి వికెట్ డౌన్..
షేక్ రషీద్ రూపంలో సీఎస్కే తొలి వికెట్ కోల్పోయింది. 27 పరుగులు చేసిన షేక్ రషీద్.. అవేష్ ఖాన్ బౌలింగ్లో ఔటయ్యాడు. 6 ఓవర్లకు సీఎస్కే వికెట్ నష్టానికి 59 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర(25), రాహుల్ త్రిపాఠి(5) ఉన్నారు.

దూకుడుగా ఆడుతున్న సీఎస్కే
167 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సీఎస్కే దూకుడుగా ఆడుతోంది. 2 ఓవర్లు ముగిసే సరికి చెన్నై వికెట్ నష్టపోకుండా 37 పరుగులు చేసింది. క్రీజులో షేక్ రషీద్(22), రచిన్ రవీంద్ర (15) ఉన్నారు.

రిషబ్ పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సీఎస్కే టార్గెట్ ఎంతంటే?
ఎక్నా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్తో జరుగుతున్న మ్యాచ్లో లక్నో బ్యాటర్లు తడబడ్డారు. రిషబ్ పంత్ మాత్రం కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 49 బంతులు ఎదుర్కొన్న పంత్.. 4 ఫోర్లు, 4 సిక్సతో 63 పరుగులు చేశాడు. అతడితో పాటు మార్ష్(30), బదోని(22) రాణించారు. సీఎస్కే బౌలర్లలో రవీంద్ర జడేజా,పతిరానా తలా రెండు వికెట్లు సాధించగా.. ఖాలీల్ అహ్మద్, కాంబోజ్ ఒక్క వికెట్ పడగొట్టారు.
రిషబ్ పంత్ హాఫ్ సెంచరీ..
రిషబ్ పంత్ ఎట్టకేలకు ఫామ్లోకి వచ్చాడు. లక్నో వేదికగా సీఎస్కేతో జరుగుతున్న మ్యాచ్లో పంత్ హాఫ్ సెంచరీ సాధించాడు. 55 పరుగులతో తన బ్యాటింగ్ను కొనసాగిస్తున్నాడు. 18 ఓవర్లు ముగిసే సరికి లక్నో నాలుగు వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది.
లక్నో మూడో వికెట్ డౌన్..
మిచెల్ మార్ష్ రూపంలో లక్నో మూడో వికెట్ కోల్పోయింది. 30 పరుగులు చేసిన మార్ష్.. రవీంద్ర జడేజా బౌలింగ్లో క్లీన్ బౌల్డయ్యాడు. 12 ఓవర్లు ముగిసే సరికి లక్నో మూడు వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. క్రీజులో రిషబ్ పంత్(29), బదోని(20) ఉన్నారు.
లక్నో రెండో వికెట్ డౌన్..
నికోలస్ పూరన్ రూపంలో లక్నో రెండో వికెట్ కోల్పోయింది. 8 పరుగులు చేసిన పూరన్.. కాంబోజ్ బౌలింగ్లో ఎల్బీగా వెనుదిరిగాడు. 6 ఓవర్లు ముగిసే సరికి రెండు వికెట్లు 42 పరుగులు చేసింది. క్రీజులో పంత్(6), మార్ష్(22) ఉన్నారు.

తొలి వికెట్ కోల్పోయిన లక్నో..
టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన లక్నోకు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. 6 పరుగులు చేసిన మార్క్రమ్.. ఖాలీల్ అహ్మద్ బౌలింగ్లో ఔటయ్యాడు. 3 ఓవర్లు ముగిసే సరికి లక్నో వికెట్ నష్టానికి 12 పరుగులు చేసింది. ఐపీఎల్-2025లో ఎక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన సీఎస్కే తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్లో సీఎస్కే రెండు మార్పులతో బరిలోకి దిగింది. ఈ మ్యాచ్కు డెవాన్ కాన్వే, అశ్విన్ దూరమయ్యారు. వారిద్దరి స్థానంలో షేక్ రషీద్, ఓవర్టన్ వచ్చారు.

తుది జట్లు
లక్నో సూపర్ జెయింట్స్ (ప్లేయింగ్ %శ×%): ఐడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, ఆయుష్ బడోని, రిషబ్ పంత్(కెప్టెన్), డేవిడ్ మిల్లర్, అబ్దుల్ సమద్, శార్దూల్ ఠాకూర్, అవేష్ ఖాన్, ఆకాష్ దీప్, దిగ్వేష్ సింగ్ రాఠీ

చెన్నై సూపర్ కింగ్స్ (ప్లేయింగ్ %శ×%): షేక్ రషీద్, రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, రవీంద్ర జడేజా, జామీ ఓవర్టన్, %మీా% ధోని(కెప్టెన్), అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, మతీషా పతిరణ





సూర్య

suryachitramagazine@gmail.com

హైదరాబాద్
మంగళవారం
15 ఏప్రిల్ 2025



# సూర్య సినిమా

# 'మాస్ జాతర' నుంచి 'తు మేరా లవర్'

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్‌గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది.





## కొత్త జోనర్ లో చేసిన ఇంపాక్ట్ ఫుల్ సినిమా హిట్ 3 - నాని

నాని తన అప్ కమింగ్ హిట్: ది 3rd కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ వైజాగ్ సంగమ్ థియేటర్‌లో భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో లాంచ్ చేశారు. ట్రైలర్ నాని క్యారెక్టర్ అర్జున్ సర్కార్‌కు ఫెరోషియస్ టోన్ సెట్ చేసే గ్రిప్పింగ్ సీక్వెన్‌తో ప్రారంభమవుతుంది. క్రిమినల్స్ వుంటే భూమి మీద 10 ఫీట్ సెల్‌లో వుండాలి లేదా భూమిలో 6 ఫీట్ హోల్ లో వుండాలి' అంటూ నాని చెప్పిన గ్రిప్పింగ్ డైలాగ్ అదిరిపోయింది. 9 నెలల పాప కిడ్నాప్‌తో కథ ప్రారంభమవుతుంది. అర్జున్ కేసును బాధ్యతగా తీసుకుంటాడు. అతను నేరస్థుల అండర్ వరల్డ్‌లోకి వెళ్లి కనికరంలేని మ్యాన్ హంట్ చేస్తాడు. న్యాయం కోసం తన మార్గంలో, అర్జున్ క్రూరమైన ప్రతీకారం తీర్చుకుంటాడు, నేరస్థులను అత్యంత హింసాత్మకమైన, క్షమించరాని మార్గాల్లో ఉరితీస్తాడు. ఇది నానికి ఇప్పటివరకూ మోస్ట్ ఇంటెన్స్ అండ్ వైలెంట్ క్యారెక్టర్. అర్జున్ సర్కార్ గా నాని బాడీ లాంగ్వేజ్, డిక్షన్, స్టన్నింగ్ ప్రజెన్స్ కట్టిపడేశాయి. సర్కార్ క్రిమినల్స్ పై చేసే పోరాటంలో కనికరం లేని వాడిగా కనిపిస్తాడు. కానీ తన వ్యక్తిగత జీవితంలో సున్నితమైన వ్యక్తిగా కనిపిస్తాడు. ఇది అతని పాత్రలో వైవిధ్యాన్ని చూపిస్తోంది. చివరి సన్నివేశాలు ఉత్కంఠగా సాగుతాయి. నాని ఫెరోషియస్ ఎంగర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. శ్రీనిధి శెట్టి అర్జున్ లవర్‌గా ఆకట్టుకుంది. డైరెక్టర్ శైలేష్ కొలను HIT: The 3rd Caseతో క్రైమ్ థ్రిల్లర్లలో మాస్టర్ అనిపించుకున్నారు. ఎమోషనల్‌గా టెక్నికల్‌గా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ని అందించారు. థర్డ్ పార్ట్ నిస్సందేహంగా అతని బెస్ట్ రైటింగ్, ఎక్సయిటింగ్ డైరెక్షన్ బ్లెండ్. నానిని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో ప్రజెంట్ చేశారు. ప్రతి విభాగం నుండి అద్భుతమైన పనిని రాబట్టడంలో విజయం సాధించారు.

## అర్జున్ S/O వైజయంతి ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్

-డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబో తున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఆలోచన ఎలా వచ్చింది? కళ్యాణ్ రామ్ ని ఎలా అప్రోచ్ అయ్యారు?**

కళ్యాణ్ రామ్ తో సినిమా చేయాలని ప్రొడ్యూసర్స్ అనుకున్నారు. అప్పటికే కళ్యాణ్ రామ్ డెవిల్, అమిగోస్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసి ఉన్నారు. ముందుగా మాస్ సినిమా చేద్దామని ఫిక్స్ అయ్యాము. మాస్ జోనర్‌లో హీరో క్యారెక్టర్‌ని తయారు చేశాను. తర్వాత ఒక పవర్‌ఫుల్ మదర్ క్యారెక్టర్ ని అనుకున్నాం. ఈ మదర్ వైజయంతి లాంటి పవర్‌ఫుల్ క్యారెక్టర్ అయితే బాగుంటుందని అనుకున్నాం. ముందు హీరోకి చెప్పాం. ఆయన చేద్దాం అన్నారు కానీ విజయశాంతి ఒప్పు కుంటేనే చేద్దాం అని క్లియర్‌గా చెప్పారు. విజయశాంతికి కథ చెప్పాం. మేడం చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. చిన్న కరెక్షన్స్ చెప్పారు. ఆ మార్పులు చేసిన తర్వాత సెట్స్ మీదకు తీసుకువెళ్లాం.

**ఇందులో మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ఏమిటి ?**

హీరో క్యారెక్టర్ అండ్ మదర్ క్యారెక్టర్ ఎవరి ఐడియాలజీలో వాళ్ళు కరెక్ట్‌గా ఉంటారు. అక్కడి నుంచే కాన్ ఫ్లిక్ట్ క్రియేట్ అవుతుంది. ఈ రెండు పవర్ ఫుల్ క్యారెక్టర్స్. విజయశాంతి ఫైట్ సీక్వెన్స్ చాలా అద్భుతంగా చేశారు. విజయశాంతి కథ విన్నప్పుడే తాను ఫైట్స్ కి సిద్ధమని చెప్పారు.

**మీరు రాజా చెయ్యి వేస్తే సినిమా చేశారు ఆ తర్వాత ఇంత గ్యాప్ రావడానికి కారణం?**

కథలు ఓకే అయ్యాయి. ఒక పెద్ద హీరో సినిమాకి అడ్వాన్స్‌లు ఇచ్చి కూడా తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగాం. అలాగే యువీ క్రియేషన్ లో ఒక కథ కోసం మూడేళ్లు పాటు కూర్చున్నాం. అది నెక్స్‌ట్ చేయబోతున్నాం. అలాగే అనిల్ సుంకర బ్యానర్ లో ఏడాదిన్నర పాటు ఒక కథ మీద వర్క్ చేయడం జరిగింది. ఎప్పుడు స్టార్ట్ అయినా పెద్ద సినిమాలౌతాయి.

**ఈ సినిమా క్లైమాక్స్ గురించి చాలా గొప్పగా చెబుతున్నారు అది ఎలా ఉండబోతుంది?**

మదర్ కోసం ఎంత త్యాగం చేయొచ్చు అది ఆడియన్స్ చూస్తారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.

**సినిమా బిజినెస్ ఎలా ఉంది ?**

చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి చాలా మంచి బజ్ ఉంది .

**ఎన్టీఆర్, కళ్యాణ్ అన్న కాలర్ ఎగరేస్తాడు అని చెప్పారు ఆ నమ్మకం ఎలా వచ్చింది ?**

ఎన్టీఆర్ సినిమా చూశారు. చూసిన తర్వాత వచ్చిన కాన్ఫిడెన్స్ అది.

**ఎన్ని ఫైట్స్ ఉన్నాయి ? ఎలా డిజైన్ చేశారు ?**

విజయశాంతి ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ పృథ్వి మాస్టర్ చేశారు. రామకృష్ణ మాస్టారు ఇంటర్వెల్, క్లైమాక్స్ రెండు ఫైట్లు చేశారు పీటర్ మాస్టర్ హీరో ఇంట్రడక్షన్ క్లైమాక్స్ ఫైట్ చేశారు.

## "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" లిరికల్ సాంగ్

రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్". ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అర్జున్ దాస్యన్ నిర్మిస్తున్నారు. "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ మూవీ నుంచి 'ఏదో ఏదో..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'ఏదో ఏదో..' లిరికల్ సాంగ్‌కు పూర్ణాచారి క్యాచీ లిరిక్స్ అందించగా, సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు. కార్తీక్, హరిణి మంచి ఫీల్‌తో పాడారు. 'ఏదో ఏదో..' సాంగ్ ఎలా ఉందో చూస్తే...'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే అరే ఏంటిలా, ఉన్నట్టుండి ముంచేశావిలా, మనసే ముసుగులు తీసే, అడుగులు వేసే బయటకు నీతోనే, కలిసే నిమిషం వణికే, పెదవులు పలికే తకధిమి తందానే...' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.



## 'దండోరా' సెకండ్ షెడ్యూల్లో బిందు మాధవి



నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'.. బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీ కాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు.

## 'కుబేర' ఫస్ట్ సింగిల్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో శేఖర్ కమ్ముల కుబేర భార తీయ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచింది. శేఖర్ కమ్ముల సినిమాలన్నీ మ్యూజికల్ బ్లాక్ బస్టర్స్. ఆయన సినిమాల మ్యూజిక్ కోసం ఆడియన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తుంటారు.



శేఖర్ కమ్ముల కుబేర కూడా మోస్ట్ అవైటెడ్ మ్యూజికల్ ఆల్బమ్. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సినిమా కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న శేఖర్ కమ్ముల కుబేర ఫస్ట్ సింగిల్ ఏప్రిల్ 20న రిలీజ్ కాబోతోంది. నేడు ప్రోమో రిలీజ్ చేస్తారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో ధనుష్ విజిలేస్తూ డ్యాన్స్ చేయడం అదిరిపోయింది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిది ద్దారు, ఇది ఈ సంవత్స రంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది.

## 'ఓదెల 2' సరికొత్త విజువల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది - డైరెక్టర్ సంపత్ నంది



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ క్రియేటర్ సంపత్ నంది విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల 2 ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?**

పార్ట్ వన్ చేసినప్పుడు సీక్వెల్ చేయాలనే ఆలోచన లేదు. ఏదైనా అవకాశం ఉంటే చేయొచ్చు కదా అని చివర్లో ఒక లీడ్ ఇచ్చాం. పార్ట్ వన్ తెలుగులో చాలా పెద్ద సక్సెస్ అయింది. ఆహా వారు తమిళ్ రేట్స్ కూడా కొనుక్కున్నారు. దీన్ని హిందీలో రీమేక్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. డైరెక్టర్ అశోక్ ఈ సినిమాకి సీక్వెల్ ఎందుకు రాయకూడదు అని అడిగారు. ఒకసారి భీమ్స్ తో మ్యూజిక్ సిట్టింగ్స్‌కి వెళ్లాను. అప్పుడు ఆ మ్యూజిక్ సిటింగ్స్ అవ్వలేదు కానీ ఈ సీక్వెల్ ఆలోచన అక్కడే క్రియేట్ అయింది.

ఫస్ట్ పార్ట్‌లో హెబ్బా పటేల్ చేసిన రాధ క్యారెక్టర్ హైలెట్ అయింది. సెకండ్ పార్ట్‌లో కూడా ఒక ఫిమేల్ క్యారెక్టర్ బలంగా ఉంటే బాగుంటుందని అనుకున్నాం. ఫస్ట్ పార్ట్‌లో ఒక దుష్ట శక్తిని అంతం అవుతుంది. దాని ఆత్మని కంట్రోల్ చేయాలంటే మరో శక్తి కావాలి. శివశక్తి లాంటి క్యారెక్టర్ వస్తే ఎలా ఉంటుందని ఆలోచన పుట్టింది. తమన్నాతో ఇంతకుముందే రెండు సినిమాలు పనిచేశాను. తను చాలా మంచి పెర్ఫార్మర్ ఈ క్యారెక్టర్‌కి తను యాప్ట్ ఉంటుందని చెప్పాను. తనకి కూడా చాలా నచ్చింది.

ఈ సినిమా గురించి సింపుల్‌గా చెప్పాలంటే సోల్ వర్సెస్ సూపర్ నేచురల్ పవర్స్. ఆత్మ వర్సెస్ పరమాత్మ. నేను శివశక్తి లాంటి క్యారెక్టర్లు మా ఊరి ప్రాంతాల్లో మా చుట్టుపక్కల ప్రాంతాల్లో చూశాను. మా నాన్నమ్మ శివశక్తిగా ఉండేవారు. చిన్నప్పుడు తనకి పూనకం రావడం నేను చూశాను. తెలిసి తెలియని వయసులో కామెడీ కూడా చేసుకునే వాళ్ళం. నానమ్మ ఆ చుట్టుపక్కల చాలా పాపులర్. ఎవరికైనా కష్టం వస్తే వచ్చి చెప్పుకునే వాళ్ళు. ఆ విజువల్స్ అన్ని నాకు గుర్తున్నాయి. అది స్క్రీన్‌కి కొత్తగా ఉంటుందని భావించాను. శివ శక్తులు నాగసాధువులుగా మారతారని శివాలయాలను పునరుద్ధరణ చేస్తారని ఇలా చాలా సమాచారం తెలిసింది. అలా నాగసాధు క్యారెక్టర్ పుట్టింది.

**తమన్నా నాగసాధు లుక్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు?**

మొదట మూడు లుక్స్ ట్రై చేసాం. తమన్నా చాలా ఫెయిర్‌గా ఉంటారు. నాగ సాధులు ఎండల్లో వుంటారు. ఆ స్కిన్ టోన్ వేరుగా ఉంటుంది. ఎన్ని మేకప్ లు ట్రై చేసిన ఫేక్‌గా అనిపించేది. నాగ సాధువుల్లో ఫారినర్స్ కూడా ఉన్నారు. తమన్నా ఎండల్లో వుంటే పింకిష్‌గా మారతారు. అసలు మేకప్ లేకుండానే చేద్దామని అనుకున్నాం. డిజైనర్ నేతలుల్లాకి ఈ విషయం చెప్పాను. నేను రిఫరెన్స్‌గా తీసుకున్న కాస్ట్యూమ్స్ అన్ని పంపించాను. ఆవిడ ఒక రెండు డిజైన్స్ వేశారు. ఫైనల్‌గా ఇప్పుడు చూస్తున్న లుక్ ని ఓకే చేసాం.

## వరల్డ్ వైడ్ గా 'మదరాసి'

శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది. ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ యాక్షన్-ప్యాక్డ్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 5న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో శివకార్తికేయన్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్‌తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్- ప్యాక్డ్ కథను చూపించబోతున్నారు. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటి స్తోంది. విద్యుత్ జామ్వాల్, బిజు మీన న్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్ స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రా ఫర్ సుదీప్ ఎలామోన్. శ్రీకర్ ప్రసా ద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044